18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 01 ఫిబ్రవరి 2025 | పేజీలు 19

## ప్లాట్ల హద్దుల రాళ్ల తొలగింపు

- వ్యవసాయ భూమిలో వేసిన వెంచర్ ను పరిశీలించిన పంచాయతీ, రెవెన్యూ అధికారులు
- టిడిపి నాయకులకు పంచాయతీ అధికారుల నోటీసులు

సూర్య ఎఫెక్ట్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండా అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి పంచాయతీలో సర్వే నెం.22-2 లో టిడిపి నాయకులు వ్యవసాయ భూమిలో వేసిన వెంచర్‌కు సంబంధించి సూర్య దిన పత్రికలో శుక్రవారం ప్రచురితమైన "అధికారంలో ఉన్నాం మాకెలాంటి అనుమతులు అవసరం లేదు" కథనంపై గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారులు స్పందించారు. టిడిపి నాయకులు వేసిన వెంచర్‌ను అధికారులు పరిశీలించి పంచాయతీ సిబ్బందితో వెంచర్ లోని ప్లాట్ల హద్దుల రాళ్లను తొలగించారు. పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ,

మిగతా 2లో

## ఇసుక మాఫియాతో యథేచ్ఛగా చెట్టా పట్టాల్

వైసీపీ నేతల అండదండలతో రెచ్చిపోతున్న వైనం

నెలసరి మామూళ్లు రూ.లక్షల్లో

ఎడాపెడా రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు

చర్యలకు ముఖ్య పాలకా"ధికారుల వెనకడుగు

# ఎస్బి కానిస్టేబులా మజాకా.. తగ్గేదే లే!



ధనమేగా అన్నిటికీ మూలం. కో అంటే దిగివస్తుంది కొండమీద ఉన్న ఆ కోతి అని మన పెద్దలు మహానుభావులు పాత చిత్రాల్లో ఊరికే పాడలేదు. ఆ ధనం ఉంటే ఎంతటి కింగునైనా బొంగు చేసుకోవచ్చు అని భావించాడో ఏమో తెలియదు కానీ అనంతపురం జిల్లాలోని పెద్దవడుగూరుకు చెందిన ఓ ఎస్బి కానిస్టేబుల్ అసాంఘిక శక్తులతో చేతులు కలిపి ఇసుక మాఫియాకు చేయూత అందిస్తూ అనతి కాలంలోనే రూ.కోట్లకు పడగలు ఎత్తాడని అత్యంత విశ్వసనీయ సమాచారం.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్

ఈ ఒక్క ఇసుక అక్రమ తరలింపు లోనే ఈ కానిస్టేబుల్ కు నెలసరి లక్షల్లో ముడుపులు అందుతున్నాయని తెలుస్తోంది. ఇదే విషయంపై మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్య ఎంతో సాహసోపేతంగా గత రెండు రోజుల కిందట "ఇసుక మాఫియాతో ఓ ఎస్బి కానిస్టేబుల్ చెట్ట పట్టాల్ " అంటూ ఓ కథనాన్ని ప్రచురించాము. అయితే ఈ కథనంపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు కనీస విచారణ కు కూడా ఆదేశించకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


ఎస్బి కానిస్టేబుల్ ఇసుక మాఫియాతో చెట్టపట్టాల్..

**ఏడేళ్లుగా పాతుకుపోయి ఇసుక అక్రమ రవాణాకు ఇలా అరంగేట్రం**

తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు మండలంలో గత ఏడేళ్లుగా పాతుకు పోయి పని చేస్తున్నా ఓ ఎస్బి కానిస్టేబుల్ గత వైసిపి ప్రభుత్వ పెద్దల అండదండలతో చేసిన అసాంఘిక కార్యకాలపాలు అన్నీ ఇన్నీకాదు. ప్రధానంగా చెప్పాలంటే పెద్దవడుగూరు మండలానికి ఆదాయ వనరుగా ఉన్న సుద్ద గనుల వద్ద ఈ ఇసుక అక్రమ రవాణాకి మొదట తెర లేపాడట. అందులో భాగంగానే కొండూరు చిత్రచేడు గ్రామాల వద్ద అక్రమంగా

మిగతా 3లో



జగన్ రెడ్డి

## రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి వెళ్లాడు..

ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్..

చంద్రబాబు వాటిని తీరుస్తూ.. అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు..

రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి భూమిపూజలు, నూతన రోడ్లు ప్రారంభం..

ఎంపీ అంబికాతో కలిసి మౌనగిరి క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

వైసీపీ నాయకుల విమర్శలపై ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ఆగ్రహం..

గత ఐదేళ్లలో ఎన్నిరోడ్లు నిర్మించారో చెప్పాలని డిమాండ్..

**రామగిరి మేజర్ న్యూస్:** జగన్ పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిపోతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిన్నింటినీ తీరుస్తూ అభివృద్ధి వైపు

మిగతా 2లో

సమస్యల పరిష్కారంలో..

## నగరపాలక వరెస్ట్!

- ప్రభుత్వ సంకల్పానికి తూట్లు ప్రజా ఫిర్యాదులు బుట్ట దాఖలు
- ఫైల్ క్లోజ్ చేసి మరుసటి రోజు విచారణకు
- ఖంగుతిన్న డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందుతోంది. అధికార, ప్రతిపక్ష పాలకుల మధ్య పరస్పర అవగాహన లేని కారణంగా ఆఖరికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అనంత ప్రజానీకం సమర్పించుకునే అర్జీలను సైతం బుట్ట దాఖలు చేస్తున్నారు.

**మచ్చుకు ఒక ఉదాహరణ తీసుకుంటే..**

అనంత నగరంలో మహిళా పబ్లిక్ టాయిలెట్స్ అత్యంత అవసరం, ఇది ప్రతి ఒక్కరూ సమాజంలో మహిళలకు ఇచ్చే ఆత్మగౌరవం. అంతటి మహిళా పబ్లిక్ టాయిలెట్స్ విషయంలో ఉన్నత అధికార పాలకుల మధ్య ఎందుకో మరి ఈ నిర్లక్ష్యం. అనంత నగర పాలకలో అసిస్టెంట్ కలెక్టర్‌గా వినూత్న పర్యవేక్షిస్తున్న అనంత నగరంలో మహిళలకు మాత్రం ఆ ఆత్మగౌర వం దక్కడం లేదు. అందుకు ఇది కూడా ఒక ఉదాహరణగా చెప్పవచ్చు.. అనంతపురం

మిగతా 04 »

ధర్మవరం మున్సిపల్ అవినీతిపై

## "గరం గరం"!!

- కలెక్షన్ అక్రమ కనెక్షన్లపై ధ్వజమెత్తిన సభ్యులు
- టిపిఓ సాయి ప్రసాద్ ను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని తీర్మానం
- పాలకవర్గాన్ని అయోమయంలో పడేసేలా అజెండా తప్పుల తడక
- ప్రశ్నాఅస్త్రాలపై నీళ్లు నమిలిన ఆ డిఈ, ఏఈ
- విషతుల్య తాగునీరు అందిస్తూ ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారంటూ అసంతృప్తి



**అనంతపురం ( ధర్మవరం), మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా ధర్మవరం మునిసిపాలిటీలో కొందరు అధికారుల కారణంగా అవినీతి గరంగరంగా మారిందని తెలుస్తోంది. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో సభ్యులు సంధించిన ప్రశ్నా అస్త్రాలకు పలువురు అవినీతి ఇంజనీరింగ్ అధికారులు నీళ్లు నమిలిన విషయం స్పష్టంగా కనిపించింది. ప్రజల విషయంలో నిర్లక్ష్యమే కాకుండా అవినీతిలో తమకుఎవరు సాటిరారు అన్నట్లుగా కొందరు అధికారుల వ్యవహారం తయారైందని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి మంచినీటి పైప్లైన్ పగిలిపోయిన మరమ్మతు

మిగతా 02 »



మహా కుంభమేళాకు

## ఆర్టీసీ బస్సులు

జెండా ఊపి ప్రారంభించిన ఆర్టీసీ జోనల్ చైర్మెన్

సురక్షితంగా వెళ్లి దర్శనం చేసుకురావాలి : చైర్మెన్ పూల నాగరాజు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద చారిత్రాత్మకంగా జరుగుతున్న మహా కుంభమేళాకు రాయదుర్గం ఆర్టీసీ డిపో నుండి 11 రోజుల బస్సుయాత్ర సందర్భంగా రెండు బస్సులను ఆర్టీసీ కడప జోనల్ చేర్మెన్ పూల నాగరాజు డిపో మేనేజర్ శ్రీనివాస్ రావుతో కలిసి శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ తరపున మహా కుంభమేళాకు బస్సులు నడపడం రాష్ట్రంలోనే రాయదుర్గం డిపో మొట్టమొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. ఒకేరోజు

మిగతా 03 »

## సివిల్ రైట్స్ పై అవగాహన సదస్సు నిర్వహించిన ఇన్చార్జి తహశీల్దార్ మునివేలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్** : ప్రతి ఒక్కరికి తన బాధ్యతలు, హక్కులు పై అవగాహన కలిగి ఉండాలని ఇన్చార్ తహసిల్దార్ ముని వేలు అన్నారు. శుక్రవారం మండలంలోని సోమలాపురం అంబేద్కర్ కాలనీలో ఉన్న ఆర్డిటి పాఠశాల యందు ప్రాథమిక హక్కుల పై, బాధ్యతలపై గ్రామస్తుల తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ సమాజంలో ఎన్నో సమస్యలతో సతమత అవుతున్న ప్రజల పట్ల కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి హక్కులు బాధ్యతలు గుర్తు చేస్తూ తమకు సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను ఆయన కోరారు. కార్యక్రమంలో ఏ ఎస్ఐ రామ్మోహన్, వీఆర్వో వినయ్ కుమార్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించండి : సీఐ కౌలుట్లయ్య



**శింగనమల,మేజర్ న్యూస్** : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. శింగనమల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లతో సిఐ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, ఆర్ సి ,ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. గతంలో ఏమైనా ఫైన్లు వుంటే గ్రామ సచివాలయంలో చెల్లాస్తే తక్కువ ఉంటుందని మీ సేవలో చెల్లిస్తే ఎక్కువ మొత్తం చెల్లించాల్సి ఉంటుందని వీటన్నిటినీ పరిగణలోకి తీసుకొని రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు సిబ్బందిని సంప్రదించి పేర్లు నమోదు చేసుకుంటే డ్రైవింగ్ లైసెన్స్ వచ్చే విధంగా చర్య లుతీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చిదంబరయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్ల హద్దుల రాళ్ల తొలగింపు

▸▸ మొదటి పేజీ తరువాయి



వీఆర్వో రమేష్ వ్యవసాయ భూమికి ల్యాండ్ కన్వర్షన్ చేయ కుండా, అహుడా, పంచాయతీ అనుమతులు లేకుండా వెంచర్ వేసి ప్లాట్లు విభజించి హద్దులు ఏర్పాటు చేయడం, ప్లాట్ల విక్రయాలు జరపడం నిబంధన లకు విరుద్ధమని, వెంచర్ వేసిన టిడిపి నాయకుల కు నోటీసులు కూడా అందజేశామని, ఈ వెంచర్ కి సంబంధించి తదుపరి చర్యలకు ఉన్నతాధికారులకు రిపోర్టు పంపుతామని వారు తెలియజేశారు.

## ధర్మవరం అవినీతి "గరం గరం"!!

▸▸ మొదటి పేజీ తరువాయి

చేయకుండా ప్రజలకు విషతుల్య నీటిని అందించడం తమను ఎంతో బాధించిందని ఆవేదన చెందారు. మరి ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంలోని డిప్యూటీ ఇంజనీర్ వీరేష్, అసిస్టెంట్ ఇంజనీర్ కళావతి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ అవినీతికి ఆజ్యం పోస్తున్నారని సభ్యు లు ఎండగట్టారు. ధర్మవరం మున్సిపాలిటీలో విచ్చలవిడిగా అక్రమ కుళాయి కనెక్షన్లు ఇస్తున్నారని, ఈ అక్రమ కుళాయి కనెక్షన్ల ద్వారా లక్షలు ఆర్జిస్తున్నారని సభ్యులే కౌన్సిల్లో ఆరోపించారు. వీరి నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందంటే అజెండా అంశాల్లో ఒక అంశానికి ఆరు లక్షలు అని రాయాల్సిన చోట 6 రూపాయలు అని చూపించడం. ఒక ఈసీ వర్కుకు సంబంధించిన టెండర్ లో రూ, 10 లక్షలకు గాను ఒక రూపాయి అని చూపించడాన్ని కౌన్సిల్లో సభ్యులు తప్పుపట్టారు ఇదే కాకుండా ధర్మవరంలోని ప్లానింగ్ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, ఇక్కడ పనిచేసే టౌన్ ప్లానింగ్ అధికారి సాయి ప్రసాద్ పనితీరు సరిగా లేదని అవినీతికి సింహ భాగంలో పనిచేస్తున్నాడని, తక్షణం ప్రభుత్వానికి సరెండర్ చేయాలని సభ్యులంతా మూకుమ్మడిగా తీర్మానం చేయడం విశేషం. ధర్మవరం మున్సిపాలిటీలో జరిగిన కౌన్సిల్ సమావేశం అవినీతి అక్రమాలను ఎండగట్టేలా సభ్యులు గరంగరంగా సాగించారని తెలిసింది.

## పీవీకేకే ఐటీలో గేట్ ద్వారా కెరీర్ అవకాశాలపై సెమినార్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురం రుద్రం పేట పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సాంకేతిక విద్యలో ఉన్నత అవకాశాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో సీఎస్ఈ, సీఎస్జీ విభాగం , కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్తంగా మెమరీ మెటీరియల్స్ ఫర్ ఇన్ఫర్మేషన్ స్టోరేజ్, కెరీర్ అపార్చునిటీస్ థ్రూ గేట్ అనే అంశం పై నిపుణుల ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ.. ఈ సెషన్ ముఖ్యంగా ఆధునిక మెమొరీ మెటీరియల్స్ గురించి అవగాహన పెంచడం, గేట్ పరీక్షలో ఉత్తమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించడం వల్ల విద్యార్థులకు ఉన్న కెరీర్ అవకాశాలుపై మార్గదర్శనం ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుందని, ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా డా. రమేష్ కరుపన్నన్, ప్రిన్సిపాల్ రీసర్చ్ సైంటిస్ట్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్, ఐఐఎస్సి బెంగళూరు విచ్చేసారని తెలిపారు. ప్రొఫెసర్ రమేష్ మట్లాడుతూ గేట్ పరీక్ష లో ఉత్తమ ప్రతిభ కనపరచుటకు మెమొరీ మెటీరియల్స్ ఎలా ఉపయోగపడతాయో, వాటి ఉపయోగాలు, పరిశ్రమల్లో వాటి పాత్ర గురించి విశ్లేషణాత్మకమైన వివరణ అందించారు. ఫేజ్-చేంజ్ మెమొరీ, రెసిస్టివ్ రామ్, ఫెరోఎలక్ట్రిక్ రామ్ వంటి ఆధునిక మెమొరీ సాంకేతికతలను పరిచయం, డేటా నిల్వ సాంకేతికతల తులనాత్మక విశ్లేషణ, నానోఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ మెమొరీలో పరిశోధనా అవకాశాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ దృష్టిలో మెమొరీ టెక్నాలజీ భవిష్యత్తు, గేట్ ప్రిపరేషన్ స్ట్రాటజీస్, సబ్జెక్ట్ ఎంపిక ఐఐటి, ఎన్ఐటి, ఐఐఎస్సి లాంటి ప్రముఖ సంస్థల్లో ఉన్న ఉన్నత విద్య అవకాశాలు లాంటి అనేక అంశాలను వివరంగా తెలియజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, తదితరులు తమ అభినందనలు తెలియ జేసారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. దిలీప్ వెంకట కుమార్, ధరణి, కన్వీనర్ డా.వీణ, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ వహీదా తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి వెళ్లాడు..

▸▸ మొదటి పేజీ తరువాయి

అడుగులు వేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పలు చోట్ల రోడ్ల నిర్మాణాలకు భూమి పూజలు, నిర్మాణం పూర్తైన రోడ్లను వారు ప్రారంభించారు. ముందుగా శుక్రవారం ఉదయం రాప్తాడు మండలం హంపాపురం సమీపంలోని మౌనగిరి ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీ అంబిక, ఎమ్మెల్యే సునీత భూమి పూజ చేశారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేటాయించిన 20లక్షల నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీ అంబికా దంపతులు కూడా పాల్గొన్నారు. ఒక పండుగ వాతావరణలో ఈ భూమి పూజ కార్యక్రమం జరిగింది. అనంతరం ఎంపీ అంబికా దంపతులతో పాటు ఎమ్మెల్యే సునీత మౌనగిరి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం రామగిరి మండలం ఎగువపల్లి నుంచి కొత్తగాదిగకుంట వరకు వయా పి.ఆర్.కొట్టాల గ్రామం మీదుగా 3కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించే 5కిలోమీటర్లు తారు రోడ్డుకు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ భూమిపూజ చేసి, స్వయంగా హిటాచి నడిపి శ్రీరామ్ పనులు ప్రారంభించారు. అనంతరం పి.ఆర్.కొట్టాల గ్రామంలో 29.50లక్షలు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ పనులకు ఇంకనూ అవసరమైన 40లక్షల నిధులను సమకూర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని చేయకుండా రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. 10లక్షల కోట్లు అప్పులు చేసి జగన్ దిగిపోతే.. ప్రతి ఏటా దీనికి 71వేల కోట్లు అసలు, వడ్డీ ఈ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తోందన్నారు. పైగా వివిధ శాఖల్లో చెల్లించాల్సిన బకాయిలే 1లక్షా 40వేల కోట్లు ఉన్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో బకాయిలు పెట్టలేదన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారన్నారు. జగన్ విలాసాలు, జల్సాలకు దుబారా చేసిన ప్రభుత్వ సొమ్ము 20వేల కోట్లు వరకు ఉందన్నారు. ఇలా మొత్తం రాష్ట్రాన్ని దివాళా తీయించిన పరిస్థితి ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్రాన్ని నెట్టుకొస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఓ వైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే.. అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులు, నూతన రోడ్లు నిర్మిస్తుంటే వైసీపీ నాయకులు, వారి కరపత్రికలో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎగువపల్లి నుంచి కొత్తగాదిగకుంట రోడ్డు 3కోట్లతో నిర్మిస్తామని చెబితే.. ప్యాచ్ వర్క్ చేయలేదంటూ పొంతనలేని ఆరోపణలు చేశారన్నారు. ఇప్పుడు రోడ్డు పనులు ప్రారంభించామని.. దీనికి ఏం సమాధానం చెబుతారన్నారు. గత ఐదేళ్లో రోడ్లన్నీ సర్వ నాశనం చేశారన్నారు. మంజూరైన రోడ్లను కూడా తమ కమీషన్ల కోసం చేయనివ్వకుండా తోపుదుర్తి సోదరులు అడ్డుకున్నారన్నారు. ఎన్ని ఇబ్బందికర పరిస్థితులున్నా.. నియోజకవర్గంలో రోడ్ల సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ స్పష్టం చేశారు..

## విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో యువకుడు మృతి

### టిప్పర్ కు గ్రీస్ పెడుతుండగా ఘటన

### ఘటన స్థలంను పరిశీలించిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి





**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్** : తన సొంత ఓ టిప్పర్ వాహనానికి కు గ్రీస్ పెడుతుండగా, అనుకోకుండా జాకీ పైకి లేవడంతో , లెవెన్ కె.వి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మృతి చెందిన ఘటన మండల పరిధిలోనే సోమలాపురం రైల్వే స్టేషన్ వద్ద ఉన్న కర్మ గారాల యార్డు వద్ద శుక్రవారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని సోమలాపురం రైల్వే స్టేషన్ వద్ద నుంచి మండలంలో ఉండే వివిధ కర్మగారాలకు మెయిన్స్ తరలిస్తుంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం రాయదుర్గం మండలం కదరంపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ సైఫుల్ల (31) తను వృత్తిరీత్యా తన సొంత టిప్పర్ కలదు. దానికి ఆయనే చోదకుడిగా ఉండేవాడు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం లోడింగ్ కి పాయింటింగ్ వద్ద వెళ్తున్న క్రమంలోనే, తన టిప్పర్ కు గ్రీస్ పెడుతుండగా ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ గురై సైఫుల్ తీవ్రంగా గాయపడ్డాడు. తన టిప్పర్ కు షాక్ సర్క్యూట్ కావడంతో టిప్పర్ పాక్షికంగా దెబ్బతింది. సైపుల టిప్పర్ పూర్తిగా దగ్ధం అయిపోయింది మంటల్ చెలరేగాటకంతో , స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన చేరుకుని మంటలను ఆర్పారు. అక్కడున్న తోటి కార్మికులు 108 వాహనంలో రాయదుర్గం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే సైఫుల్లా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటన స్థలన్ని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. స్థానిక విఆర్ఓ వినయ్ కుమార్ రెడ్డి, లైన్మెన్ సలీం భాష పాల్గొన్నారు.

## దళారుల చేత మోసపోకుండా కంది పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### - క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద రాజులు



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్ పట్టణం నందు కంది పంట రైతులు దళారులకు ఇచ్చి మోస పోకుండా మీ కంది పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటుందని తెలుగుదేశం పార్టీ నియర్ నాయకుడు క్లస్టర్ ఇంచా ర్జ ఆనందరాజులు అన్నారు. కనేకల్ మండలం నందు కంది కొనుగోలు కేంద్ర ం రాయదుర్గం ఏడీ లక్ష్మీనారాయణ చేతుల మీదిగా శుక్రవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కాస్త ఇంచార్జ్ ఆనంద్ రాజులు మాట్లాడుతూ ఖరీఫ్ 2024వ సంవత్సరం నందు 8965 ఎకరాలలో 3586 హెక్టర్ల కంది పంట సాగు చేశారన్నారు. కంది పంట కోతలు అయిపోయినాయి పంట కూడా ఆశాజనకంగా ఉన్న పబ్లిక్ మార్కెట్లో ధర తక్కువ ఉండటం వలన రైతుల ఇబ్బందులను చూసిన ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కందిరీత పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అన్నారు. ఈ సంస్థ నందు ఏడుగుల ఐదు 7550 రూపాయలు కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులు బయట మార్కెట్లో తక్కువ ధరకు అమ్మకుండా దళారుల నమ్మి మోసపోకుండా ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రైతులు మొదట రైతు సేవా కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్ట్రేషన్ నంబరు కంతుల షాంపులను కార్డు సంస్థకు ఇవ్వాలన్నారు. శరత్ 7981884111, అలాగే సురేష్ 9550400989 సమస్త సిబ్బందికి ఫోన్ ద్వారా సంప్రదించడం వలన వారు పంటను చూసి కొనుగోలు చేయడానికి జరుగుతుందన్నారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు కంతులను మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ లక్షనాయక్, ఏవో శ్రావణ్ కుమార్, కన్వీనర్ లాలెప్ప, మాజీ ఉపసర్పంచ్ ఆనందరాజులు, మాజీ కన్వీనర్ సుదర్శన్, వన్నా రెడ్డి చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ బాబు, మాజీ అధ్యక్షులు మిల్ చంద్రశేఖర్ గుప్తా, గోపాల్ రెడ్డి, చాంద్ భాష, మాజీ ఎంపీపీ కవిటు మాబు తదితరులు పాల్గొన్నారు.

# పశువులలో బాహ్య, అంతర పరాన్న జీవుల నిర్మూలనను అశ్రద్ధ చేయొద్దండి

### పశు వైద్యాధికారి శ్రీనివాసులు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని ముద్దలాపురం గ్రామంలో సర్పంచ్ ధనుంజయ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కూడేరు మండల వ్యాప్తంగా 20-1-25 నుండి 31-1-25 వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడమైనది అని తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం నాడు ముద్దలాపురం గ్రామంలో బాహ్య పరాన్న జీవులు(పిడుదులు, గోమార్లు, పేలు) అంతర పరాన్న జీవులు (నులి పురుగులు, బద్దె పురుగులు, కార్జేపు జలగలు) నిర్మూలన ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించి, బాహ్య పరాన జీవుల మందును పశువులకు పిచికారి చేపించి అంతర పరాన్న జీవుల మందును తెప్పించారు. పశువులలో ఎద లక్షణాలు, గర్భకోశ వ్యాధులు, గొర్రెలు మరియు మేకలలో సీజనల్ వ్యాధులు, ప్రస్తుతం



వేసుకోవలసిన టీకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ పశు ఆరోగ్య శిబిరంలో పెద్ద పశువులకు నట్టల నివారణలు 67, దూడలలో 20, సాధారణ చికిత్సలు 40, గర్భ నిర్ధారణలు 8, మొత్తం 25 మంది రైతులు లబ్ధి పొందినారు. ఈ కార్యక్రమంలో ముద్దుల పురం సర్పంచ్ ధనుంజయ పశు వైద్య సిబ్బంది డాక్టర్ (శ్రీనివాసులు, ఎల్ఎస్ఏ భాగ్యలక్ష్మి, ఏహెచ్ఏలు దామోదర్, యశోద, భవాని, రఘు వర్ధన్, గోపాలమిత్ర తిరుపాల్, ఎంఎస్డి కంపెనీ ప్రతినిధి నారాయణస్వామి రైతులు ధనుంజయ్య, శకుంతలమ్మ, ఈడిగ గోపాల్, వన్నల నాగరాజు, నారాయణస్వా తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళాకు ఆర్టీసీ బస్సులు

▸▸ మొదటి పేజీ తరువాయి

రెండు బస్సుల్లో డ్రైవర్లు, వంటవారు, ప్రయాణీకులతో కలిసి 75 మంది బయలు దేరడం అభినందనీయమన్నారు. పోను 2,500 కి.మీ. రాను 2,500 కి.మీ. కావున మహాకుంభ మేళాకు బయలుదేరే ప్రయాణీకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బస్సు దిగి దైవ దర్శనం కోసం వెళ్లే సమయంలోను, తిరిగి బస్సు ఎక్కే సమయంలో సమూహంగా ఉండాలని, ఒంటరిగా బస్సులు వదిలి వెళ్ల వద్దని కోరారు. అల్పాహారం, రెండు పూటలా భోజనం కూడా ఆర్టీసీ ఏర్పాటు చేసింది. కావున అందరూ కలిసి మెలిసి ప్రశాంతంగా దైవ దర్శనం చేసుకుని, క్షేమంగా గమ్యస్థానం చేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ అసిస్టెంట్ ఎంఎండీ షఫి, కార్లో డీఎంఈ నాగరాజు, ఎన్ఎంయూ డిపో సెక్రెటరీ హెచ్ టీ స్వామి, ఈయూ డిపో సెక్రెటరీ రామలింగప్ప, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, కార్యాలయ సిబ్బంది, కలుగోడు మాజీ సర్పంచ్ మోహన్ రంగ, టీడీపీ నాయకులు ఏ. తిప్పేరుద్ర పాల్గొన్నారు.

# రథసప్తమి వేడుకలకు హాజరు కావాలని...

### ఆర్థిక మంత్రి కేశవ్‌కు ఆహ్వానం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చారిత్రాత్మక ప్రసిద్ధ భూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మాఘ మాసాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 3, 4వ తేదీలలో నిర్వహించే రథసప్తమి వేడుకలకు హాజరు కావాలని సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిత్రగుడి చిరంజీవి సేవా సమితి ప్రతినిధులతో కలిసి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ఆహ్వానం పలికారు. సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిరంజీవి, కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి ఉరవకొండ పట్టణంలోని తెదేపా కార్యాలయానికి వెళ్లి మంత్రి కేశవ్ తో కలిశారు. బూదగవిలో ఫిబ్రవరి 3, 4వ తేదీలలో జరిగే రథసప్తమి వేడుకలకు రావాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ ను ఆహ్వానించారు. రథసప్తమి వేడుకలకు సంబంధించి ఆహ్వాన పత్రికలను ఆయనకు అందజేశారు. రథసప్తమి సందర్భంగా వేడుకలకు హాజరై, సూర్యనారా యణ స్వామిని దర్శించుకుని, స్వామి ఆశీర్వచనం తీసుకోవాలని సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిత్రగుడి చిరంజీవి కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రామస్వామి, భీమన్న, నాగేంద్ర, అఖిల్, బాలు, చక్రవర్తి పాల్గొన్నారు.

# కంది విత్తన కొనుగోలు కేంద్రం ప్రారంభం

### - వ్యవసాయ శాఖ అధికారిణి వాసుకి రాణి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నందు శుక్రవారం వ్యవసాయ శాఖ గోడౌన్ నందు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏపీ మార్క్ఫెడ్ వారి సౌజన్యంతో మండలంలోని గ్రామీణ ప్రాంత రైతు సోదరులకు ఖరీఫ్ నందు పండించిన కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. కంది విత్తనములు తేమ శాతం 12% మించకుండా ఉన్న విత్తనాన్ని ఏపీ మార్కెట్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని ఈ కందులను అనంతపురం మార్కెట్ గోడౌన్ కు చేరిన వారం రోజులకు రైతులకు విత్తర సొమ్ము జమ చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా...

## అభివృద్ధిలో ముందంజ - గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గత వైకాపా ప్రభుత్వము ప్రజలను దోచుకుతిని రాష్ట్రాన్ని అప్పుల కుప్పల్లో పెట్టారని ఆ అప్పుల భారం ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఉన్న అభివృద్ధిలో ఈ రాష్ట్రం ముందంజలో ఉందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. గుంతకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే ఒక్క చంద్రబాబుకే సాధ్యమని రాష్ట్ర అభివృద్ధి కోసం తండ్రి కుమారులు ఎంతో కృషి చేస్తున్నారని ఇతర రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు చూసేలా వీటి దిద్దుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రానికి పరిశ్రమలు తేవాలని ఎంతో ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలను కూడా ప్రతి ఒక్కటి అమలు చేస్తామని అన్నారు. అంతేకాకుండా గుంతకల్లులో వెన్నెముకగా ఉన్నటువంటి రైల్వే రైల్వే సమస్యలను కూడా రైల్వే డియాను దృష్టికి తీసుకెళ్లామని కోవిడ్ సమయంలో గుంతకల్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేటువంటి రైళ్లను నిలుపుదల చేశారని వాటిని తిరిగి ప్రారంభం చేయాలని కోరినట్లు చెప్పారు. అదేవిధంగా బళ్లారి రోడ్డులోని హనుమాన్ సర్కిల్ ధర్మవరం గేటు రోడ్డులోనే రైల్వే బ్రిడ్జిలను త్వరగా ఏర్పాటు చేసేలా చూడాలని వివిధ సమస్యలను తెలిపినట్లు దీనికి డిఆర్ఎం స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుమ్మనూరు నారాయణ స్వామి, బండారు ఆనందు, పత్తి హిమబిందు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శీర్పి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం

### పాల్గొన్న తహసిల్దార్ షర్మిల, ఎస్ఐ శివ




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధి లో శీర్పి గ్రామంలో ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షర్మిల ఎస్ఐ శివ పాల్గొని అనంతరం అధికారులు మాట్లాడుతూ చట్టాలను దుర్వినియోగం చేయవద్దనీ చట్టాలపైఅవగాహన కలిగివుండాలని అని పౌరహక్కుల దినం సందర్భంగా తెలియజేశారు. అలాగే ఎస్సీ ఎస్టీల అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయించాలని, మహిళల మరియు చిన్న పిల్లలపై అరాచకాలు, వరకట్న వేదింపులు వాటి గురించి క్లుప్తంగా వివరించడం జరిగినది. అలాగే చట్టాలను ఎవరికి వారు అనుకూలంగా మార్చుకోరాదని అలాగే దుర్వినియోగ పరచవద్దని సూచించారు. అందరూ కలిసి మెలిసి సామరస్యంగా జీవించాలని ఘర్షణలకు కక్షలకు మోసాలకు పాల్గొనకూడదన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సి.షర్మిల, ఎస్ఐ శివ, సబ్ డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్ మరియు వీఆర్వో ఈశ్వర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రవి కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్బి కానిస్టేబులా మజాకా.. తగ్గేదేలే!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇసుక తరలించేందుకు తన సామాజిక వర్గానికి చెందిన వారితో యదేచ్ఛగా రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణాను వ్యాపారంగా మూడు పూవ్వులు ఆరుకాయలుగా మార్చుకున్నాడని తెలిసింది. కొండపల్లి వద్ద సుద్ద ఫ్యాక్టరీలో తరలిస్తున్న టిప్పర్లు, ఉదయం పూట ట్రాక్టర్లతో తరలిస్తున్న ఇసుక పై కాపు కాసి మరి నెల నెల రూ.లక్షల్లో మామూళ్లు పెట్టుకున్నాడని తెలిసింది. ఆ మండలంలో ఎవరిని కదిలించినా ఈ కానిస్టేబుల్ వక్ర పనులు చేస్తాడంటే చేసే ఉద్యోగం చిన్నదే అయితే నేమి బాధ్యతగా విధులు నిర్వహించాల్సిన ఆ పనిలో చెప్పలేనన్ని అడ్డదారులు తొక్కి అనతి కాలంలోనే కోట్లకు పడగలెత్తాడంటే మామూలు విషయం కాదండోయ్. మండలం మొత్తంలోని అక్రమ ఇసుక రవాణాని తన కనుసైగలతో నడుపుతున్నాడు అంటే మనోడు ఎంతటి ఘనాపాటో ఆ కానిస్టేబుల్ ను ఏళ్ల తరబడి ఒకే చోట ఒకే స్థానంలో ఉంచి వెనకేసుకొస్తున్న ఆ ఉన్నతాధికారికే తెలియాల్సి ఉంది. ఎవరెవరో పోలీసు అధికారులకు నెల మామూళ్లు అందిస్తున్నా అంటూ బాహాటంగా ఇతనే పలువురు వద్ద చెబుతూ ఉండటం విశేషం.మరి ఈఎస్‌బి కానిస్టేబుల్ అవినీతి, అక్రమాలపై, అక్రమ ఆస్తులపై మంచి పేరున్న జిల్లా ఎస్పీ జగదీష్ ను సైతం కొందరు కిందిస్థాయి సిబ్బంది ఈఎస్బి కానిస్టేబుల్ విషయంలో తప్పుడు నివేదికలు అందిస్తూ ఎలాంటి చర్యలు లేకుండా తప్పిస్తున్నారని తెలిసింది. మరి ఏడేళ్లుగా ఒకే చోట పాతుకుపోయిన ఈ ఎస్బి కానిస్టేబుల్ విషయంపై జిల్లా ఎస్పీ ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# బీసీ, ఈబీసీ కార్పొరేషన్ రుణాలకు 30నుంచి దరఖాస్తుల స్వీకరణ : కూడేరు ఎంపీడీవో కుళ్లాయి స్వామి

### మొత్తం 29రకాల స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అవకాశం

### ఐదేళ్ల తర్వాత మంజూరు కానున్న రుణాలు



**కూడేరు, మేజర్ న్యూస్ :** బిసి ఈబీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు శుక్రవారం ఎంపీడీవో కుల్లాయి స్వామి ఒక ప్రకటన విడుదల చేశాడు. సందర్భంగా ఎంపీడీవో కుల్లాయ స్వామి మాట్లాడుతూ రుణాలు మంజూరు చేసేందుకు టీడీపీ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని, తొలుత బ్యాంకు లింకేజితో సబ్సిడీ రుణాలను వివిధ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు అని తెలిపారు. సబ్సిడీ రుణాల కోసం మండలంలోని బీసీ మరియు ఈబీసీలు ఈ నెల 30వ తేదీ నుంచే దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. మొత్తం 42రకాల స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించుకునేం దుకు ఈ నెల 30వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. వీటితో పాటు లక్షల యూనిట్ విలువతో జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు కూడా అవకాశం కల్పించారు.ఫిబ్రవరి 7వ తేదీ వరకు ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు దరఖాస్తులను స్వీకరిస్తారని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి తెలిపారు. పైగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన రుణాలను లబ్ధిదారుల మెడపై కత్తి పెట్టి మరీ వసూలు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి కార్పొరేషన్లకు పూర్వవైభవం రానుంది.మండలంలోని వివిధ రకాలైన స్వయం ఉపాధి యూనిట్లను బీ ఫార్మసీ /డీ ఫార్మసీ చేసిన నిరుద్యోగులకు జనరిక్ మందులు దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు అందజేయనున్నారు.

# పెన్షన్ తనిఖీ నిర్వహించిన ప్రత్యేక అధికారి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలంలో కళ్యాణదుర్గం ఎంపిడిఓ సీనియర్ అధికారి నాగేశ్వరరావు పెన్షన్లు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి ఒకటో తేదీ ఎంపిడిఓ అధికారులు, సచివాలయం సిబ్బంది పెన్షన్ పంపిణీ చేస్తారని, ఉదయం ఆరు గంటలకే పెన్షన్ అర్హత కలిగి ఉన్న వారి వారి ఇళ్ళకు ఉదయం ఆరు గంటలకే వెళ్లి వారికి పెన్షన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పెన్షన్స్ తనిఖీ చేయుటకు కళ్యాణదుర్గం సీనియర్ ఎంపీడీవో అధికారి నాగేశ్వరరావు పెన్షన్స్ తనిఖీ నిర్వహించుటకు కనేకల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయానికి విచ్చేశారు. అనంతరం ఎంపీడీవో అధికారి నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోనూ పల్లెల్లోనూ పెన్షన్లు అర్హత కలిగిన వారికి



పెన్షన్లు సరిగా ప్రజలకు అందుతున్నవి లేనిది తనిఖీ నిర్వహించడం కోసం ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. పెన్షన్స్ ఎవరికైనా సరిగ్గా అందనీయడల మీ దగ్గరలోని సచివాలయం కార్యాలయంలో గాని లేదా ఎంపీడీవో కార్యాలయంలో గాని అధికారులకు తెలియజేయాలని ఆయన తెలిపారు.

## సమస్యల పరిష్కారంలో..

# నగరపాలక వరెస్ట్!

▸▸ మొదటి పేజీ తరువాయి


అనంతపురము నగరపాలక సంస్థ

ATP202501203606

మీరు ఇచ్చిన అర్జీ సమస్య పైన పరిశీలనా చేయు నిమిత్తము ఈ రోజు తేది 29-01-2025 సమయము 11:30 AM Executive Engineer వారి ఛాంబర్ నందు హాజరు కావలసినదిగా కోరడమైనది.

కమీషనర్
నగరపాలక సంస్థ
అనంతపురము

శ్రీ. అనిల్ కుమార్ D.No. 1-386, Ananthapuramu


Anil Kumar
In a town with more than 2 Lac female Population it is unfortunate to see that there is not even a single dedicated public toilet for women.
In spite of at least 140 complaints given on the same subject, no action on the same for the last 3 years is unfortunate and reflects sad state of affairs

ATP202501203606

నగరానికి చెందిన డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ మహిళల పబ్లిక్ టాయిలెట్స్ కోసం గత మూడు సంవత్సరాలుగా అనంతనగర పాలకలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏకంగా 140 అర్జీలు సమర్పించాడు. అయితే వాటన్నింటినీ అధికారులు ఆయన కు తెలియకుండానే సమస్య పరిష్కారం అవుతున్నట్లు క్లోజ్ చేస్తూ ఉండడం విశేషం. అందులో భాగమే జనవరి 20,2025న ఒక అర్జీ సమర్పించాడు, అందుకు సంబంధించి ఆయనను అదే నెల 29న విచారణకు రమ్మని నగరపాలక లోని ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆహ్వానం పలికాడు. ఇది బాగానే ఉంది అనుకొని అక్కడికి వెళ్లే ముందు ఓసారి తన అర్జీ ఎక్కడ ఉందని ఆన్లైన్లో పరిశీలించుకోగా విచారణకు పిలిచిన రోజుకు ముందే అనగా 29 -1- 2025న విచారణకు పిలిచి, 28-1-2025న సమస్య పరిష్కారమైందని ఫైల్ క్లోజ్ చేయడం విశేషం. ఇది గమనించిన ఆయన ఒక్కసారిగా అనంత నగరపాలక ఇంజనీరింగ్ అధికారుల తీరుపై అవాక్కయ్యాడని తెలిసింది.

## ఎంపీడీఓ నిర్మలా కుమారి పదవీ విరమణ

### ప్రజలందరి సహకారంతో సాధ్యమైన రీతిలో నా విధులను నిర్వర్తించాను: ఎంపీడీఓ నిర్మలా కుమారి

### ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు: బొమ్మన శ్రీరామిరెడ్డి



**శింగనమల,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉద్యోగం పొందిన నాటి నుండి పదవి విరమణ అనేది తప్పనిసరిగా ఉంటుం దని వైయస్సార్ సీపీ సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి తెలియజేశారు. శింగనమల మండలంలో ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన నిర్మలా కుమారి పదవి విరమణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఎంపీడీఓ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత 40 నెలలుగా శింగనమల మండల ఎంపీడీఓ గా బాధ్యతలు నిర్వహించి అందరితో కలిసి మెలసి ఉండి సాటి అధికారుల,ప్రజాప్రతినిధుల మన్ననలు పొందటమే కాకుండా పలుమార్లు ఉత్తమ ఎంపీడీఓ గా నిర్మలా కుమారి అవార్డు పొందారని ఆయన ప్రశంసించి అభినందించారు. ఎంపీడీఓ నిర్మలా కుమారి మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలలో నా సర్వీసులో శింగనమల మండల ప్రజలు, తోటి అధికారులు, ప్రజాప్రతినిధులు,మీడియా సోదరులు పూర్తి సహకారం అందించి సహకరించారని అందుకుగాను వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం పలుశాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,పలు పార్టీల నాయకులు, సచివాలయ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. తహశీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎంపిడీఓగా నిర్మలా కుమారి మంచి పరిపాలన అధికారిగా పేరు తెచ్చుకున్నారని తెలియజేశారు. అన్నిశాఖలను ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చాలా కష్టపడి పని చేస్తారని తెలియజేశారు. ఎంపీడీఓ నిర్మలకుమారికి ఘన సన్మానం...: శింగనమల మండలంలో ఎంపీడీఓగా గత 40 నెలలుగా విధులు నిర్వహించిన నిర్మలా కుమారి శుక్రవారం పదవి విరమణ సందర్భంగా తహశీల్దార్ బ్రాహ్మయ్య,వైసిపి సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి,కోఆప్షన్ సభ్యులు మర్తాడు ఆలీభాషా,సర్పంచులు గుజ్జల వెంకట్రాముడు,బొమ్మన గోపాల్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీఓ భాస్కర్ ,మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్,టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ,ఏపీఓ శ్రీదేవి, ఎపిఎం వీరనారప్ప, పంచాయతీ కార్యదర్శి లీలారాణి,సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి,ఎంపీడీఓ కార్యా లయ సిబ్బంది,ఉపాధిహామి సిబ్బంది, ఏపీఎం కార్యాలయ సిబ్బంది, పలువురు జర్నలిస్టులు, పలుశాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ఎంపీడీఓ దంపతులు నిర్మలా కుమారి,రంగ నాయకులను శాలవాలతో సత్కరించి పూల బొకేలు అందించి ఘనంగా సన్మానించారు

## ఆర్య వైశ్యులు కష్టం, తెలివి,

# సేవలో ముందుంటారు

### వాసవీ మాత త్యాగం, ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

### పాతూరు, కొత్తూరు ఆలయాల్లో అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ

### నగరంలో ఆర్యవైశ్యులకు ఇళ్లు, ఇంటి పట్టాలు ఇస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** కష్టపడి పని చేసే తత్వం, తెలివిగా వ్యాపారం చేసే సత్తా, సేవా కార్యక్రమాల్లో ముందు గుణం ఆర్యవైశ్యుల సొంతమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో శుక్రవారం జరిగిన వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. పాతూరు, కొత్తూరు అమ్మవారి శాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభాలతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి పండితులు, ఆలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు. రెండు ఆలయాల్లో అమ్మావార్లకు అధికారికంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పట్టు వస్త్రాలు సమర్పించారు. కొత్తూరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తూరు అమ్మవారి శాల నందు ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కుల దైవం అయిన వాసవీ మాత భౌతిక దేహాన్ని విడిచి భగవంతునితో ఐక్యమైన రోజునే వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. అమ్మవారు భూమిని విడిచి వెళ్లే సమయంలో తాను ఆదిపరాశక్తి అవతారమని, స్త్రీల గౌరవాన్ని, ధర్మాన్ని కాపడటానికి వాసవీమాత అవతారంలో వచ్చారని పురాణాలు చెబుతున్నాయన్నారు. వాసవీ మాత సందేశాల్లో త్యాగం, శాంతి, కలిసి బతకడం వంటి కీలకమైన విలువలను నిలబెట్టేలా ఆర్య వైశ్యులు జీవిస్తున్నారన్నారు. వాసవీ మాత మనకు నేర్పించిన పాఠాలు ఎంతో గొప్పవని.. ప్రపంచంలో శాంతి స్థాపనకు ఉపయోగపడతాయన్నారు. అందకే వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం మొదటి హామీని నెరవేర్చినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పెనుగొండలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. ఆర్య వైశ్యులకు మొదటి నుంచి కష్టపడే తత్వం ఉందని, తెలివితేటలతో వ్యాపారాలు చేసి మిగిలిన వర్గాలకు సాయంగా ఉన్నారన్నారు. వారికి మోసం చేయడం తెలియదని.. సేవా కార్యక్రమాల్లో ముందుంటారన్నారు. త్వరలోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ కు 140కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. పేద ఆర్యవైశ్యులకు సబ్సిడీ రుణాలు అందిస్తామన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా ఆర్యవైశ్యులకు నగరంలో స్థలాన్ని సేకరిస్తున్నామని తెలిపారు. వారికి త్వరలోనే ఇంటి పట్టాలతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు అమ్మవారి శాల ఆలయ కమిటీ సభ్యులు మచ్చా నర్సింహులు, మిట్ట ఆంజనేయులు, మనోజ్, సూర్య ప్రకాష్, తాటి మధు, కృష్ణం రఘు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు రత్నమయ్య, పాతవూరు ఆలయ కమిటీ సభ్యులు చల్లా కృష్ణ రంగయ్య, గర్జాల నాగరాజు, పిన్ని నాగరత్నం, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మికి ఫెడరేషన్ డైరక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రాయలసీమ బలిజ సంఘం యువజన జిల్లా అధ్యక్షుడు తొండపునాటి రమేష్, కార్పొరేటర్ బాబా, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, శీన, టీడీపి నాయకుడు చెరుకుతోట పవన్ కుమార్ ఆర్యవైశ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఈవోలకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోండి

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు విజ్ఞాపన పత్రం అందించిన ఎంపీఈవోలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు (ఎంపీఈవోలు) చాలీచాలని వేతనాలతో, అభద్రతాభావంతో వ్యవసాయ శాఖలో విధులు నిర్వర్తిస్తున్నామని, తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఎంపీఈవోల సంఘం రాష్ట్ర జనరల్ అధ్యక్షులు రెడ్డి ప్రసాదు, అనంతపురం జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఉపాధ్యక్షులు భాగ్యలక్ష్మి, ఉరవకొండ డివిజన్ అధ్యక్షులు గంగన్న కోరారు. ఉరవకొండ పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఆర్థిక మంత్రిని కలిసిన ఎంపీఈవోలు ఆయనకు సంబంధిత వినతి పత్రాన్ని సమర్పించారు. గత వైకాపా ప్రభుత్వం విడుదల చేసిన సచివాలయ నోటిఫికేషన్‌లో ఎంపీఈవోలకు పరీక్ష రాసేందుకు అర్హత కల్పించాలని గత పాలకులకు పలుసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కొంతమంది ఎంపీఈవోలు గ్రామ వ్యవసాయ సహాయకులుగా ఉద్యోగాలు పొందినట్లు గుర్తు చేశారు. ఇంకా రాష్ట్రవ్యాప్తంగా 1386 మంది ఎంపీఈవోలు చాలీచాలని వేతనాలతో వ్యవసాయ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా, అంది అందని వేతనాలతో తమ జీవితాలను నెట్టుకొస్తున్నామని, 3, 4నెలలు దాటిన తమకు వేతనాలు సక్రమంగా అందడం లేదని వాపోయారు. 2014-19లో గత తెదేపా పాలనలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపీఈవోల వ్యవస్థను తీసుకొచ్చారని, ఆయన ఆలోచనతో బహుళ ప్రయోజన విస్తరణ అధికారుల వ్యవస్థ పురుడు పోసుకున్నట్లు తెలిపారు. 2015 నుంచి బహుళ ప్రయోజన విస్తరణ అధికారులుగా తమకు హోదా కల్పించి వ్యవసాయ శాఖలో తమకు ఉద్యోగం కల్పించి ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉన్నామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ ను ఎంపీఈవోలు కోరారు. వివరాలు పరిశీలించిన మంత్రి కేశవ్ స్పందించారు. తమ వినతిని సంబంధిత వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆర్థిక మంత్రి కేశవ్ ఎంపీ ఈవో లకు భరోసా ఇచ్చారు. తమ సమస్యను సావధానంగా విని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ఎంపీఈవోలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోల సంఘం ప్రతినిధులు బులికొండ తిరుపతయ్య, మోహన్ నాయక్, రామకృష్ణ నాయక్, రామాంజనేయులు, రమేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే వేసవిలోపు పట్టణ వాసులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తాం

### రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తాగునీటి సరఫరా వ్యవస్థను పూర్తిస్థాయిలో మెరుగుపరిచి, పట్టణముతో పాటు మిగతా గ్రామాలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. దాదాపు రూ.22కోట్లతో ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి తాగునీటి కోసం జరుగుతున్న పైపులైన్ పనులను చిన్న ముష్టూర్ వద్ద శుక్రవారం ఆర్థిక మంత్రి కేశవ్ పరిశీలించారు. అక్కడ పైప్లైన్ పనులను పర్యవేక్షిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ డిఈఈ అంజుమన్ సఫ్రీన్, జేఈఈ ఐజయ్య ను పైప్ లైన్ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా ఆర్థిక మంత్రి కేశవ్ విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు పైప్ లైన్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. పీఏబీఆర్ నుంచి ఊదిరిపికొండ కొండమీదకు పంపింగ్ పనులు గతంలోనే పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ, మరిన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం పైప్ లైన్ పనులు చేస్తున్నట్లు చెప్పారు. . గత వైకాపా నిర్లక్ష్య వైఖరితో పట్టణానికి మట్టితో కూడిన తాగునీరు సరఫరా జరుగుతున్నట్లు అసహనం వ్యక్తం చేశారు. అక్కడ పనులు చేయాలంటేనే ఫిల్టర్ బెడ్లు కూలే పరిస్థితిలో ఉన్నాయని, వాటికి ప్రత్యామ్నాయంగా కొత్త టెక్నాలజీతో మైక్రో ఫిల్టర్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మైక్రో ఫిల్టర్ ఏర్పాటుకు అనంతపురం ఎంపీ అంబికా రూ.60లక్షలు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. మైక్రో ఫిల్టర్ ద్వారా తాగునీటి క్వాలిటీని మెరుగు పరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఉరవకొండ పట్టణముతో పాటు ఇతర గ్రామాలకు తాగునీటి సమస్య తలె త్తకుండా ఒక నిర్దిష్ట ప్రణాళికతో వెళుతున్నామని ఆర్థిక మంత్రి కేశవ్ విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ సైట్ ఇంజనీర్ దాక్షాయిని, నాయకులు ప్యారం కేశవానంద, కోనాపురం రామాంజనేయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

### – మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్

కదిరి, మేజర్ న్యూస్: కదిరి మున్సిపల్ పరిధి లోని బిసి, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు, కులాల వారు 2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను స్వయం ఉపాధి జనరిక్ మెడికల్ షాపుల కోసం ఫిబ్రవరి 7వ తేదీలోగా ఏపీ ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ నందు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. మున్సిపాలిటీ 86 యూనిట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. అందులో బీసీలకు 71 స్వయం ఉపాధి, జనరిక్ మెడికల్ షాప్ 1, కాపు లకు 8 యూనిట్లు, ఈ బీసీ లకు రెండు యూనిట్లు, జనరిక్ మెడికల్ షాప్ 1, కమ్మ లకు రెండు యూనిట్లు, జనరిక్ మెడికల్ షాప్ 1, రెడ్డి ఒక యూనిట్, ఆర్యవైశ్య ఒక యూనిట్, జనరిక్ మెడికల్ షాప్ 1, బ్రాహ్మణ స్వయం ఉపాధి ఒక యూనిట్ చొప్పున మంజూరైనట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వాల్మీకుల ఎస్టీ అంశాన్ని కేంద్రానికి నివేదించండి

### – సి.ఎస్.ను కోరిన కాలవ



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** వాల్మీకి బోయల చిరకాల వాంచ అయిన ఎస్టీ. జాబితాలో చేర్చే అంశంపై సాధ్యమైనంత త్వరగా కేంద్రానికి సానుకూల నివేదిక పంపాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆయన సి.ఎస్.తో సమావేశమై ఈ విషయంపై చర్చించారు. దశాబ్దాల కాలంగా వాల్మీకి బోయలు ఎస్టీ సాధన కోసం అనేక పోరాటాలు చేస్తున్నారన్నారు. న్యాయమైన బోయల కోర్కెను తీర్చడానికి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో ప్రయత్నించారన్నారు. ప్రస్తుత ఎన్.డి.ఏ. ప్రభుత్వం 2017 డిసెంబరులో చంద్రబాబు సర్కారు చేసిన తీర్మానానికి కట్టుబడి ఉందన్న విషయాన్ని వివరిస్తూ.. కేంద్రానికి స్పష్టం చేయాలని కాలవ సి.ఎస్.ను కోరారు. ఈ మేరకు సాధ్యమైనంత త్వరగా సమాధానం పంపడంతో పాటు సదరు విషయాన్ని జాతీయ ఎస్టీ కమిషనుకు కూడా నివేదించాలని కాలవ విన్నవించారు.

## డిపో ట్రాఫిక్ ఇన్‌చార్జ్‌కు సన్మానం



హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం ఆర్టీసీ డిపో ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఆర్ నాయక్‌ను సన్మానించిన హిందూ పురం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ యూనిటీ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారెడ్డి, డిపో అధ్యక్షుల రంగనాథ్, డిపో చైర్మన్ కిరణ్ కుమార్, డిపో కార్యదర్శి వెంకటేష్, డిపో కోశాధికారి రవిచంద్ర ,డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్, డిపో ట్రెజర్ రవిచంద్ర, గ్యారేజీ ప్రెసిడెంట్ రాంప్రసాద్ ,గ్యారేజ్ సెక్రెటరీ రవికుమార్, ఎల్ ఎన్ టి రెడ్డి, టీఎస్ నాథ్, నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఆరోపణలు అవాస్తవం

### –వైసీపీ మండల కన్వీనర్ రాము



హిందూపురం మేజర్ న్యూస్: సుదీర్ఘ కాలం రాజకీయ రంగంలో ఉంటూ ఎమ్మెల్యేగా,మంత్రిగా, ప్రస్తుతం పుంగనూరు ఎమ్మెల్యేగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక ఆయన భూ అక్రమ దారుడంటూ ఆరోపిస్తూ విచారణ పేరుతో కూటమి ప్రభుత్వం సబ్ కమిటీని నియమించడం శోచ నీయమని హిందూపూర్ రూరల్ వైసీపీ కన్వీనర్ సంతే బిదనూర్ రాము ఓ ప్రకటన లో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రాజకీయ రంగంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సీఎం నారా చంద్రబాబు నాయుడు తో సమకాలీడని ఆయన రాజకీయ రంగంలో ఎన్నో ఆటుపోట్లు చూసి ప్రతి ఎన్నికల్లో ప్రజల అభిమానాన్ని పొంది ఎమ్మెల్యేగా మంత్రిగా ఉండి ప్రజాభివృద్ధికిఎంతగానో కృషి చేశారన్నారు,అలాంటి వ్యక్తిని పట్టుకొని అక్రమంగా అటవీ భూములు ఆక్రమించుకున్నారని , ప్రభుత్వ నిధులతో తమ వ్యవసాయ క్షేత్రానికి బిటి రోడ్డు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు, ప్రభుత్వం ఆయనపై సబ్ కమిటీ తోపాటు ఎన్ని కమిటీలు వేసిన విచారణలో కడిగిన ముత్తంల బయటపడతాడని తెలిపారు.

## పౌర హక్కులపై అవగాహన



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా సివిల్స్ రైట్స్ డే కార్యక్రమంలో భాగంగా పోలీసులు రెవెన్యూ అధికారులు పౌర హక్కుల పై గ్రామాల బాట పట్టి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం భారత రాజ్యాంగ స్ఫూర్తితో సమాజంలో అణగారిన వర్గాలైన దళిత, గిరిజనుల హక్కులపై తెలియజేశారు. సివిల్స్ రైట్స్ డే పౌరహక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. అ కాలనీలలో నెలకొన్న ప్రధాన సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా అధికారులు దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులతోపాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ‘ఫీజు పోరు’ను విజయవంతం చేయండి

### – వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు – 5న అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం నుంచి ర్యాలీ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న విద్యార్థులకు అండగా ఉండేందుకు ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ‘ఫీజు పోరు’ను విజయవంతం చేయాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ‘ఫీజు పోరు’కు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రతి త్రైమాసికానికి ఒకసారి విద్యార్థుల ఫీజులను విడుదల చేసేవారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 8 నెలలు అవుతున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం రూ.1780 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిపోతే వైఎస్ జగన్ సీఎం కాగానే ఆ బకాయిలను విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా ఫీజులు చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. లేకపోతే పరీక్షలకు సైతం అనుమతించేది లేదని తేల్చి చెబుతున్నారన్నారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. కొన్ని చోట్ల ఫీజుల ఒత్తిడి



తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలోనే విద్యార్థులకు తోడుగా ఉండేందుకు ‘ఫీజు పోరు’ నిర్వహించనున్నట్లు చెప్పారు. రూ.3900 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5వ తేదీన ఉదయం 10.30 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ‘ఫీజుపోరు’లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వాసవిమాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎంజీ రోడ్డు నందు గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం శుక్రవారం పట్టణంలోని ఆర్యవైశ్యు లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థ సారథి స్వగృహం నుంచి అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్లి ఆలయంలో సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తో పాటు మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర యువ నాయకులు వంశీకృష్ణ, తలుపుల గంగాధర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు, ఆర్య వైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేళ ల ,తాళాల నడుమ మహిళలు అమ్మవారికి కళాశాల ద్వారా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక అలంకరణ చేసి పట్టణంలోని ప్రధాన పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.



## రచయిత పామిరెడ్డి దామోదర్ రెడ్డికి తెలుగు వెలుగు సత్కారం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంత పురం నగరంలోని శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పామిరెడ్డి దామోదర్ రెడ్డికి ఇటీవల గిడుగు రామ్మూర్తి జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టివి రెడ్డి మాట్లాడుతూ హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి రాధా రాణి, ఫౌండేషన్ అధ్యక్షురాలు శాంతి కృష్ణ, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళారత్న బిక్కీకృష్ణ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సంస్థ ప్రధాన కార్యదర్శి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్ష ,ఉపాధ్యక్షులు.మంచాల. రామకృష్ణారెడ్డి, ఆకుమళ్ళ. రహీం, యం.సాంబశివుడు, కె.సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

## వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర, మేజర్ న్యూస్: వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినంగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో స్థానిక పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో కన్యాకాపరమేశ్వరి అమ్మవారి కి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు..అనంతరం గుండుమల తిప్పేస్వామికి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు.అనంతరం ఆయన అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి, ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, కుల పెద్దలు అధ్యక్షులు, వాసవి సంఘం కార్యవర్గ సభ్యులు , పార్టీ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీర్‌పై చర్యలు తీసుకోండి

### – వికలాంగ ఏఈ పై వేధింపులకు గురిచేస్తున్న మున్సిపల్ ఇంజనీర్

### – మున్సిపల్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రామ్మోహన్ రెడ్డినీ కోరిన వికలాంగులు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న జై శంకర్ అనే ఏ ఈ పై మున్సిపల్ ఇంజనీర్ కే బాలసుబ్రమణ్యం వేధింపులపై చర్యలు తీసుకోండని వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు హరినాథ్ రెడ్డి రామాంజనేయులు నగరంలోని మున్సిపల్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రామ్మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 చట్టం ప్రకారం వికలాంగులను కించపరుస్తూ మాట్లాడి వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా చేస్తున్న మున్సిపల్ ఇంజనీర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కనీసం కనికరం కూడా లేకుండా ఇష్టానుసారంగా దుర్భాషలాడడం అతని వికలత్వాన్ని హేళనగా చేసి చూడడం, అదేవిధంగా ఇతరులతో కూడా హేళనగా చేసే విధంగా చొరవ చూపడంపై వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయనపై శాఖ పరమైన చర్యలతో పాటుగా అతని వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**పాలు, గుడ్లు, పౌష్టికాహారాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**



**రామగిరి మేజర్ న్యూస్** రాప్తాడు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నేపథ్యంలో ఆమె రాప్తాడులోని అంగన్వాడీ కేంద్రానికి వెళ్లారు. అక్కడ పిల్లలు ఎంత మంది ఉన్నారు.. ఎంత మంది హాజరయ్యారన్నది ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలో గర్భిణీలు, బాలింతలు ఎంత మంది ఉన్నారు.. వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాలు, గుడ్లు, పౌష్టికాహారం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందాల్సినవి క్రమం తప్పకుండా అందించాలన్నారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. బాలింతలు, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## బాల్య వివాహాలతో బాలికల భవితకు అవరోధం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలతో అనేక అనర్థాలు ఉన్నాయని, ముఖ్యంగా బాలికలక భవిత ప్రమాదంలో పడుతుందని ఐసీడీ ఎస్ గోరంట్ల మండల సూపర్ వైజర్ రజిత కొండసాని ఆందోళన వ్యక్తం చేశారు. గోరంట్లలోని రామశంకరయ్య కాలనీ, పులేరు రోడ్డులోని సంచార జీవనం సాగించే వారి కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సదస్సులో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, బాలికలపై లైంగిక వేధింపులు, పోక్సో కేసులు, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మాతా, శిశు వుల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. కిసోరి బలికల్లో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఐసీపీఎస్ కౌన్సిలర్ శివలత, సోషల్ వర్కర్ వనజాక్షి, పంచాయతీ సెక్రటరీ సౌమ్య, మహిళా పోలీసులు లక్ష్మీ, ప్రభావతి, అంగన్వాడీ వర్కర్లు పద్మా, ప్రమీల, గాయత్రి, నూర్జహాన్, ఏఎన్ ఎం మల్లీశ్వరి, ఆశా వర్కర్ చిన్నమ్మ పాల్గొన్నారు.

## మహిళపై వ్యక్తి దాడి



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ఇంటి దగ్గర ఒంటరిగా ఉన్న మహిళపై వ్యక్తి దాడి చేసిన సంఘటన బత్తలపల్లిలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు.. విద్యాధరి పాఠశాల ఎదురుగా నివాసమున్న ఎం. సుహాసిని అనారోగ్యం సరిగా లేకపోవడంతో ఇంటి దగ్గర ఉంది. శుక్రవారం సాయంకాలం అశోక్ అనే వ్యక్తి బాధ్యత మహిళ ఇంటి తలుపులను గట్టిగా బాధడంతో ఈమె కొట్టవద్దని మందలించింది అయితే ఆ మనిషి ఆక్రోసాని గురై వెంటనే కటే తీసుకొని తీవ్రంగా గాయపరిచాడు. స్థానికులు గమనించి వెంటనే ఆమెను దగ్గరలోని ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. ఆమె తలపై, ఛాతిపై తీవ్రంగా గాయాలైనట్లు వైద్యులు సూచించారు.

**మానవత్వం మరిచిన పోలీసులు..**

అశోక్ అనే వ్యక్తి దాడి చేయగా తీవ్రంగా గాయాలపాలై స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి తమ బాధను చెప్పుకోవడానికి ప్రయత్నించగా సిబ్బంది అందరూ ఉన్నప్పటికీ కూడా ఎవరూ పట్టించుకోకపోవడంతో మహిళ స్టేషన్ నిస్సాహాయ స్థితిలో పడిపోయి ఉన్నప్పటికీ పోలీసులు మానవత్వం మరిచి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. స్టేషన్ నిండా సిబ్బంది ఉన్నపుడు కూడా ఆమె బోరను విలపిస్తున్నప్పటికీ కనీసం పలకరించే వారు కూడా కరువయ్యారు. ఇదే విషయాన్ని స్థానికులు ఎస్సై సోమశేఖర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా ఆయన కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు సానికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి న్యాయం చేయాలని బాధత మహిళా కోరుతుంది.

## నార్సింపల్లిలో పౌరహక్కుల దినోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని నార్సింపల్లి ఎస్సీ కాలనీలో (పౌర హక్కుల దినోత్సవం) సివిల్ రైట్స్ డే సందర్భంగా తహసిల్దార్ మారుతి సిఐ బోయ శేఖర్ లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సివిల్ రైట్స్ డే పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను, ఎవరితోనైనా గ్రామస్తులకు సమస్యలు ఉంటే పౌర హక్కులకు భంగం కలిగిస్తూ ఉంటే అలాంటి వారి పై ఫిర్యాదు చేయాలని కోరారు, జిల్లా వ్యాప్తంగా సివిల్స్ రైట్స్ డే కార్యక్రమంలో భాగంగా పోలీసులు రెవెన్యూ అధికారులు పౌర హక్కుల పై గ్రామాల ప్రజలకు అవగాహన, భారత రాజ్యాంగ స్ఫూర్తితో సమాజంలో అణగారిన వర్గాలైన దళిత, గిరిజనుల హక్కులపై తెలియ పరిచారు. గిరిజన దళిత కాలనీలలో కాలనీలలో నెలకొన్న ప్రధాన సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి జి.ప్రకాష్, విఆర్ఓ అనిల్ కుమార్, మహిళా సంరక్షణ కార్యదర్శి సుశీల మరియు గ్రామస్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్లలో కుష్టి వ్యాధిపై అవగాహన ర్యాలీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి మనం చేసుకున్న పాపము వలన కానీ, ఎలాంటి శాపం ఫలితంగా నో రాదని, వ్యాధి మైకో బ్యాక్టీరిం లెప్రే అనే బ్యాక్టీరియా వలన వస్తుందని ఆరోగ్య విద్యా బోధకులు ఎస్ఎండి షఫీ తెలిపారు. శుక్రవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాకెట్ల గ్రామం ఎస్సీ కాలనీలో డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ మాట్లాడుతూ . 2025 జనవరి 30 వ తేదీ నుంచి 2025 ఫిబ్రవరి 13 వరకు నిర్వహించే కుష్టు వ్యతిరేక పక్షోత్సవాలను పురస్కరించుకొని గ్రామాల్లో ప్రజలకు కుష్టు వ్యాధిపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, ముఖం, చెవులు, వీపు మీద నొప్పిలేని బుడిపెలు, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోవడం, కాళ్లు తిమ్మర్లు, ముక్కు దూల అణిగిపోవుట లాంటి లక్షణాలు కనిపిస్తే కుష్టు వ్యాధి సోకినట్లు నిర్ధారించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే బహుళ ఔషధ చికిత్స ద్వారా కుష్టు వ్యాధి నయం చేసుకోవచ్చన్నారు. అనంతరం గ్రామంలో కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం పద్మావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

**-పాల్గొన్న పరిటాలశ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆత్మర్పణ దినోత్సవాన్ని ఆలయ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం అభిషేకం,కన్యకలు మంగళస్నానాలు ఆచరించి పాండురంగ స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి మం గళవాయిద్యాలతో 102 కలిశాలతో, ఆర్యవైశ్య మహిళలు కన్యకాపరమేశ్వరి దేవి ఆలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అకకడ సర్వదేవత హెూమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి క్షీరాభిషేకం, ఆర్యవైశ్యులచేత అభిషేకం, అమ్మవారికి వడిబియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ హాజరై అమ్మవారికి పట్టుచీర సమర్పించి ప్రత్యేకపూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో చేనేత ప్రముఖులు టిడిపి నాయకులు సంద రాఘవ, ఫణి కుమార్, జింకా పురుషోత్తం, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

## క్యాన్సర్ బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**ధర్మవరం మేజర్ న్యూస్:** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఓ బాధితురాలికి మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక సీఎంఆర్ఎఫ్ పథకాన్ని మంజూరు చేయించారు. ఈ చెక్కును అనంతపురం బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు కొనకొండ్ల రాజేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన జి వెంకట్ లక్ష్మి గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి బసవతారకం హాస్పిటల్ లో చికిత్స పొందేలా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 7 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి వారి కుటుంబం మంత్రి సత్య కుమార్ యాదవ్ కు బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## బత్తలపల్లి స్టోర్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్నిక



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బత్తలపల్లి స్టోర్ డీలర్ సంగం అధ్యక్షునిగా అవినేని సోమిరెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో మండల వ్యాప్తంగా ఉన్న స్టోర్ డీలర్లు సమావేశమై ఏకగ్రీవంగా బత్తలపల్లి స్టోర్ డీలర్ సంఘం అధ్యక్షునిగా అవినీతి సోమిరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్క స్టోర్ డీలర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు ఈ కార్యక్రమంలోనెట్టం రమణ, చిత్తంబర్ రెడ్డి ,కిష్టయ్య , గరిసినపల్లి రవి ,చల్లా ఓబుల నాయుడు, జంపుల రవి ,పురుషోత్తం రెడ్డి , అనంతసాగరం కిష్టా ,గురుప్రసాద్ ,రామాంజనే యులు, శివయ్య ,నాగేంద్ర, సూర్యనారాయణ, రామానాయుడు, దుర్గమప్ప ,నాగరాజు ,పురుషోత్తం, నాగేష్ వెంకటసుబ్బయ్య ,సంజీవరెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అమ్మవారి ఆత్మార్పణ దినం



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక అమ్మవారి శాలనందు వాసవి మాత ఆత్మార్పణ దినం ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిపై అమ్మవారిని వుంచి ఆర్యవైశ్యులు భుజాల మీద మోసుకొంటు మేళ తాళాల మధ్య గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి స్థానిక వీరభద్ర స్వామి దేవాలయం వద్ద గంగ పూజ చేసి ప్రత్యేకంగా అలంకరించిన కలశాలలో గంగను తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం పురోహితులు అమ్మవారికి ప్రత్యేక పూజ మంత్రపుష్పం మహా మంగళహారతి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాలు చేశారు అనంతరం నారాయణ సేవ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు.

## చిన్మయ విద్యాలయంలో ఎన్‌సిసి పరీక్షలు



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని డిబి కాలనీలో గల డీవీడీబీఎస్ చిన్మయ విద్యాలయంలో శనివారం ఆదివారం రెండు రోజుల పాటు జరగనున్న నేషనల్ క్యాడెట్ కార్ప్స్ పరీక్షలు సిక్స్ ఆంధ్ర బెటాలియన్ పరిధిలో గల 20 పాఠశాలల నుండి 650 మంది విద్యార్థిని విద్యార్థులకు సిద్ధాంతపరమైన, ఆచరణాత్మకమైన పరీక్షలు నిర్వహించనున్నారు. ఏ సర్టిఫికెట్ కొరకు ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇందు కొరకు బెటాలియన్ నుండి కమాండింగ్ ఆఫీసర్ , ఏఎన్ఓలు, సీటీవోలు పాల్గొననున్నారు. విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిమిత్తం చిన్మయ విద్యాలయం పాఠశాల క్రీడా మైదానంలో గుడారాలను ఎన్ సి సి అధికారులతో కలిసి విద్యాలయ ఏఎన్ఓలు నవీన్ కుమార్, ఎమ్ ప్రత్యూష, లక్ష్మి ఏర్పాట్లను చేశారు. ఏర్పాట్లకు విద్యాలయ మేనేజ్మెంట్ ఉపాధ్యాయ బృందం సహకారం అందించారు.

## అడవికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు..



మడకశిర మేజర్ న్యూస్:పట్టణ పరిధిలోగల హిందూపురం ప్రధాన రహదారి కి సమీపంలో ఉన్న అటవి ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కొన్ని చెట్లు కాలిపోయాయి అక్కడే సమీపంలో గల గోశాల నిర్వహిస్తున్న నిర్వహకుడు మడకశిర ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించి హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది అనంతరం గోశాల నిర్వాహకుడు మాట్లాడుతూ..మడకశిర ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది లేకపోతే దగ్గరలో గల గోశాలలో గల ఆవులు వాటి మేత మొత్తం కాలి బూడిదయ్యేదని తెలియజేస్తూ ఫైర్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తనిఖీ



నల్లమాడ, మేజర్ న్యూస్: మండలంలోని రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మీ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని గ్రామస్తులకు సూచించారు. తొలుత ఆరోగ్య కేంద్రం లోని రక్త పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగానే మలేరియా, డెంగీ కేసుల గురించి సిబ్బంది తో ఆరా తీశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సిబ్బంది వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది, జోనల్ హెల్త్ విస్తరణఅధికారి నిత్యపూజయ్య, ఫీల్డ్ అధికారి మహబూబ్ భాష, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ దేవల నాయక్, సూపర్ వైజర్ శశిధర్, సిహెచ్ ఓ రామాంజనేయులు , ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలంలోని బీసీ ఈ బీసీ కమ్మ రెడ్డి కార్పొరేషన్ల కింద 51యూనిట్లు మంజూరయ్యాయని ఎంపీడీవో శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ 47, ఈబీసి 2, కమ్మ1, రెడ్డి 1. యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. ఫిబ్రవరి 7వ తేదీలోపు అర్హులైన అభ్యర్థులు ఆన్ లైను దరాఖాస్తు చేసుకొనుటకు 1 పాస్ పోర్ట్ సైజు ఫోటో, కుల ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రములు సంబందిత గ్రామా సచివాలయలయ నుండి సంగ్రహించినవి మాత్రమే రేషన్ కార్డు ఆధార్ నంబరుతోపాటు నమోదు చేసుకోవాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరమునకు ఏపీవోబిఎంఎంఎస్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొనవలసినదిగా తెలియజేశారు

## విజయవంతంగా ముగిసిన పశు ఆరోగ్య సదస్సులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా లోని పుట్టపర్తి మండలంలో 20.1.2025 నుండి 31.01.2025 వరకు డాక్టర్ రవినాయక్ ఇంచార్జి పశు వైద్యాధికారి ఆధ్వర్యంలో రెండు టీంలు గా మండలంలోని పశువైద్య కేంద్రాలకు దూరంగా, వైద్య సేవలు అందని మారుమూల గ్రామాలలో 11 రోజులపాటు 22 గ్రామాల్లో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సాధారణ కేసులు 1297, గర్భకోస వ్యాధులు 271, కృత్రిమ గర్భధారణ 28, గర్భనిర్ధారణ 241, పశువుల నట్టాల నివారణ 1585, గొర్రెలు మేకల నట్టాలనివరణ 28728, గొర్రెల మశుచి టీకాలు 5878, కోళ్ల టీకాలు 2084, లబ్ది పొందిన రైతులు 721 చొప్పున పశు సేవలు అందించడమైనది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి పశు వైద్యాధికారి డాక్టర్ రవినాయక్ , పశువైద్య సిబ్బంది , రైతులు పాల్గొని పశు ఆరోగ్య శిబిరాలను విజయవంతం చేయడం తో పాటు మారుమూల గ్రామాలకు పశువైద్య సేవలు అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేయడమైనది. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి రవినాయక్ తో పాటు సిబ్బంది సూర్యప్రకాష్, నాగరాజు, శశిధర్, సాయికుమార్ నాయక్, తార శంకర్ నాయక్, కుల్లాయి నాయక్ , పృధ్వి, హిమబిందు, జ్యోతి , మల్లిక , రైతులు పాల్గొన్నారు.

# హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం..

**హిందూపురం మేజర్ న్యూస్:** అనంతపురం సోమలదొడ్డి దగ్గర ఉన్న నారాయణ బాయ్స్ హాస్టల్ క్యాంపస్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న టీ.చరణ్ మూడవ అంతస్తు నుంచి దూకి మరణించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు బాబావలి, చంద్రశేఖర్ రెడ్డి, కదిరిష్, శివకుమార్ యువ నాయకులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి మరణం పై సమగ్రమైన విచారణ చేయాలని నారాయణ కళాశాలను సీజ్ చేయాలని మంత్రి నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలని, విద్యార్థులపై నారాయణ కళాశాలలో ఫీజుల వేధింపులు ఆపాలని, గత వారం రోజుల నుంచి అనేక రూపాలలో పోరాటాలు జరుగుతున్న పోలీస్, విద్యాశాఖ అధికారులు నారాయణ కళాశాల సీజ్ కేసు నమోదు చేయడం సరికాదని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఈ సంఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేసి నారాయణ కళాశాలను



సీజ్ చేయాలని అదేవిధంగా నారాయణ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ,ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు లిఖిత్, నరసింహమూర్తి, దివాకర్ రెడ్డి ,సల్మాన్, సందీప్ ,పవన్, అఫ్రిద్ ,వెంకటేష్, ఇనాం, గోపి ,నూర్ ,భరత్ ,ఆమెన్, నరేంద్ర, చరణ్ ,నితిన్ హరీష్ ,ముక్తదీర్ ,వలిసబ్ ,సాకీబ్ పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు బంద్

కదిరిటౌన్, మేజర్ న్యూస్: అనంతపురం లో నారాయణ విద్యాసంస్థల్లో గత 11 రోజుల క్రితం ఇంటర్ విద్యార్థి చరణ్ కళాశాల భవనం నుండి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఎందుకు తక్షణమే నారాయణ కళాశాల్ల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని శుక్రవారం ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, వై ఎస్ ఆర్ ఎస్ యు ఆధ్వర్యం లో పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించడంతోపాటు నారాయణ పాఠశాల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ విద్యార్థి మృతి పై జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు నోరు మెదపక పోవడా



నికి వారు తీవ్రంగా తప్పు పట్టారు. మంత్రి నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం కాబట్టే నేటికీ విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగలేదని మండిపడ్డారు. జిల్లా ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయకులు కక్కుర్తి పడి నేటికీ చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యా నారాయణ సంస్థను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరింతగా ఆందోళన లో ఉద్ధృతం చేస్తామన్నారు. నారాయణ విద్యా సంస్థల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులను పోలీసులు పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించి, ఆపై వదిలిపెట్టారు. కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శేషం మహేంద్ర, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బాబ్జాన్, వైయస్సార్ ఎస్ యు చంద్రశేఖర్, విద్యార్థి సంఘాల నాయకులు గణేష్, అఖిల్, బన్నీ, అరుణ్, శ్రీకాంత్, భాను, సాయికుమార్పా ,ఏఐఎస్బి జిల్లా సాయి కార్యదర్శి సాయి కిరణ్, ఎస్ ఎస్ యు ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉపేంద్ర, విద్యార్థులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించి.. వలసలు నివారించాలి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ కి సిపిఐ నాయకులు విన్నవించారు. సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధి పనులు మండలంలో కొన్ని గ్రామాలు మాత్రమే అయ్యాయని, ఇంకా మండలం లో చాలా గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించ లేదని దీంతో పనులు లేక కూలీలు వలస పోయే పరిస్థితి వచ్చిందని అధికారులు మాత్రం వింత సమాధానాలు చెబుతున్నారన్నారు. కూలీలకు సక్రమమైన పద్ధతిలో పనులు కల్పించలేదని సక్రమంగా పనిచేసే వారికి బిల్లులు రాకుండా పని చేయని వారికి కూడా బిల్లులు మంజూరు చేస్తుంటే చాలామంది పనికి వెళ్లే కార్మికులందరూ కూడా ఉపాధి లో జరుగుతున్నటువంటి అవినీతి అక్రమాల పైన ఉపాధి పనులకే పోవడం మానేస్తున్నా రని దీనికి అధికారుల బాధ్యత వహించాలని పేర్కొ న్నారు. ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారం స్పందించి పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పిం చాలని జాబ్ కార్డుతో సంబంధం లేకుండా పని కల్పించి సంవత్సరం అంతా పని ఉండేలా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి, రైతు సంఘం నాయకులు పూల శ్రీనివాసులు, మహిళా సంఘం నాయకులు రత్నభాయి, సిపిఐ నాయకులు సుధాకర్, రమణ, గంగులప్ప రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



### చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించిన
## వైయస్సార్ సమన్వయకర్త ఈరలక్కప్ప



రొళ్ల మేజర్ న్యూస్:మోర్ బాగల్ గ్రామ పంచాయతీ వైయస్సార్సీపి సర్పంచ్ బి, యం,తిప్పేస్వామి,భార్య విమల ప్రమాదవశాత్తు పడిపోయి గాయపడి మడకశిర ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్,ఎల్, ఈరలక్కప్ప, ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించి ప్రమాదం జరిగిన విషయాన్ని వారితో అడిగి తెలుసుకున్నారు. ఆయన తో పాటు రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా సంఘము అధ్యక్షులు రంగేగౌడ్,సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి, నరసింహమూర్తి, మడకశిర ఎంపీపీ కవిత సత్యనారాయణ, ముస్లిం ఐక్యవేదిక తాలూకా అధ్యక్షుడు నసీం బేగం మందలపల్లి సర్పంచ్ అశ్వత్ సిసిగిరి సర్పంచ్ డి.ఎల్ ఎంజారే **గౌడ్ , ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**

## డిఎంకు ఘన సన్మానం



హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం ఆర్టీసి డిపో నందు నూతనంగా ఎన్నిక కాబడిన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కమిటీ శుక్రవారం డిపో మేనేజర్ తో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా రెడ్డి ఆధ్వర్యంలో డిపో మేనేజర్ ని కలవడం జరిగినది. డిపో అధ్యక్షులుగా రంగనాథ్ , చైర్మన్గా కిరణ్ కుమార్ , డిపో సెక్రటరీగా వెంకటేష్ ,డిపో ట్రెజరర్ గా రవిచంద్ర , డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాబా ఫక్రుద్దీన్ ,గ్యారేజ్ అధ్యక్షులుగా రాంప్రసాద్ , గ్యారేజ్ సెక్రటరీగా రవికుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిపో కమిటీ సభ్యులు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం సాయంత్రం జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం షెడ్యూల్ చేసుకుని జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో అనంతపురం రెవెన్యూ డివిజన్లోని కూడేరు, బుక్కరాయసముద్రం, నార్పల మండలాలకు చెందిన 5 కేసులకు సంబంధించి విచారించగా, అందులో రెండు కేసులను ఆమోదించగా, మరో రెండు కేసులను తిరస్కరించగా, ఒక కేసుకు సంబంధించి పునః పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఎ.మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, కూడేరు, బుక్కరాయసముద్రం, నార్పల తహసీల్దార్ లు మహబూబ్ బాషా, పుణ్యవతి, అరుణ కుమారి, కలెక్టరేట్ ఈ సెక్షన్ సిబ్బంది హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**– ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు**



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని యోగివేమన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహులు పదవీ విరమణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు నిర్వహించారు. ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విచ్చేశారు. ఎమ్మెల్యేకి కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎంఈఓ తిరుపాల్ నాయక్ ఆధ్వర్యంలో కదిరి శాసన సభ్యులను దుశ్యాలువలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో ఉపాధ్యాయుడు నరసింహులు పాత్ర ఎనలేనిదని. పాఠశాల అభ్యున్నతికి, విద్యార్థుల సంరక్షణకై ఎంతో కృషి చేశారని తెలిపారు. ఉపాధ్యాయుడు రాబోయే రోజుల్లో ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కొనియాడారు. పాఠశాల పరిసరాల గురించి. కావలసిన అవసరాల గురించి సీనియర్ ఉపాధ్యాయులు వాదనపల్లి సుబహాను అడిగిమరీ తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యు న్నతి కృషి చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు కృష్ణమోహన్ నాయుడు, మాజీ ఎంపీపీ మాబు సాబ్, సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ అంజినప్ప, కౌలేపల్లి మాజీ సర్పంచ్ ఉరాతి చంద్ర, కిరణ్ నాయుడు, సోముల నాయక్, మల్లికార్జున నాయుడు, కావిడి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అంటరానితనాన్ని రూపు మాపాలి : ఎస్సై




తాడిమర్రి, మేజర్ న్యూస్ : సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలని ఎస్సై కృష్ణవేణి పిలుపుని చ్చారు. పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవా న్ని సివిల్ రైట్స్ డే పురస్కరించుకొని తాడిమర్రి గ్రామ ఎస్సీ కాలనీలో ఎస్సై కృష్ణవేణి తాసిల్దార్ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగా హన కలిగి ఉండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరి చినట్టు మాట్లాడితే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. ప్రతి నెల చివరి రోజున గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది దినేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వైకాపా మహిళా అధ్యక్షురాలిగా లక్ష్మీదేవి ఎంపిక



యాడికి, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా ఉపాధ్యక్షురాలుగా పెద్ద పేట గ్రామానికి చెందిన లక్ష్మీదేవిని నియమించినట్లు మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ తనకు ఈ బాధ్యతలు ఇవ్వడం పట్ల ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి, పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల శ్రేయస్సు కోసం పాటుపడతానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలి

**– సివిల్ రైట్స్ డేలో పాల్గొన్న ఎస్ఐ, డిప్యూటీ తహశీల్దార్**

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ నందు శుక్రవారం ఎస్ఐ కృష్ణమూర్తి, డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హక్కులను తెలుసు కోవడం ద్వారా న్యాయం పొందవచ్చునని వెనకబడిన కులాల కోసం సివిల్ ప్రతి నెల చివరి రోజు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరాలు తెలుసుకొని సక్రమంగా అందేలాగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారి కుల దరువు తన పత్రాలు జారీలో ఏమైనా సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే కుల వివక్షత లేకుండా ప్రతి ఒక్కరూ సమాజంలో మంచి జీవనం సాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణమూర్తి డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు వీఆర్వో పెద్దన్న, వీఆర్ఏలు సచివాలయ సిబ్బంది మహిళా పోలీసులు కాలనీ వాసులు కూడా పాల్గొన్నారు.



## వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ..

రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల పట్టణంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినం సందర్భంగా కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కుల పెద్దలు అధ్యక్షులు వాసవి సంఘం కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మార్పణ ,ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి..ఈ పూజ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు జడ్పిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**– జెసి దంపతుల పూజలు**



అనంతపురం మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని ప్రముఖ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, జెసి ఉమా రెడ్డి దంపతులు శు క్రవారం వాసవి మాత ఆత్మార్పణ పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా వాసవి మాత ఆత్మార్పణ పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు చొరవ చూపింది. దీంతో జెసి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వాసవి మాతకు ఆత్మార్పణ కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణం అని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా నేడు ఈ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



# ఆర్టీసీలో ఉద్యోగం కత్తిమీద సాము లాంటిది

-వారి సేవలు ఒక్క రోజు ఆగినా ప్రజలు ఇబ్బందులు తప్పవు

- పరిటాల శ్రీరామ్





**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగం అంటే చాలా సులభంగా ఉంటుందనే భావన చాలా మందిలో ఉందని.. కానీ ఆర్టీసీలో ఉద్యోగం మాత్రం చాలా శ్రమతో కూడుకున్నదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం ఆర్టీసీ డిపోలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ధర్మవరం డిపోలో సుదీర్ఘకాలం పాటు పని చేసి పదవీ విరమణ పొందిన ఈశ్వరయ్య, ప్రభాకర్ రెడ్డికి వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇద్దరు ఉద్యోగుల్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని.. అయితే ఇన్ని రోజులు వారు ఎలాంటి సేవలందించారన్నది చాలా రోజుల పాటు గుర్తుంటుందన్నారు. ముఖ్యంగా ఆర్టీసీలో సుదీర్ఘకాలం పాటు చేయడం చాలా శ్రమతో కూడుకున్నదన్నారు. డ్రైవర్లు, కండెక్టర్లు, డిపోలో పని చేసే సిబ్బంది శారీరక శ్రమ అంతా ఇంతా కాదన్నారు. వీరంతా ప్రతి రోజు పని చేస్తేనే ఎన్నో వేల మంది తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుతారన్నారు. అదే వీరు ఒ?క్క రోజు పని చేయకపోయినా ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిపోతుందన్నారు. ఇన్ని రోజులు పాటు చాలా కష్టపడ్డారని.. ఇక నుంచి కుటుంబ సభ్యులతో సంతోషంగా వారు గడపాలని ఆకాంక్షించారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఏపీ సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, గవ్వల నారాయణస్వామి, ఆర్టీసీ అధికారి మేడాపురం నరసింహులు, కండక్టర్ నరసింహులు, శంకర్ డ్రైవర్ కైకులేట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసగా మారిన ధర్మవరం కౌన్సిల్ మీట్

-రాజీనామాలైన చేయాలి లేదా వైసీపీ కండువా నైనా కప్పుకోవాలి

-పార్టీ మారిన కౌన్సిల్ సభ్యులపై వైసిపి కౌన్సిలర్ జెసిబి రమణ ధ్వజం

-మేము సొంత ఇమేజ్తో గెలిచాం

-నీవు రాజీనామా చేసి గెలవగలవా

-పార్టీ మారిన కౌన్సిలర్ డోలా ఓబులమ్మ సవాల్

-టీపీవో సాయిప్రసాద్ను సరెండర్ చేస్తూ కౌన్సిల్లో తీర్మానం



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఇటీవల వైసిపి నుంచి గెలిచిన కొందరు కౌన్సిలర్లు పార్టీలు మారారు అటువంటివారు కౌన్సిలర్ గా రాజీనామా అయినా చేయాలి లేదా వైసిపి కండువా కప్పుకొనినైనా కౌన్సిల్ హాల్ లోకి రావాలని వైసిపి కౌన్సిలర్ జెసిబి రమణ డిమాండ్ చేశారు. దీంతో కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు 26వ వార్డు వైసిపి కౌన్సిలర్ డోల ఓబులమ్మ ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిజెపి తీర్థం పుచ్చుకోగా ఎన్నికల అనంతరం మరో ఇద్దరు కౌన్సిలర్లు జనసేన పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. దీంతో కౌన్సిలర్లు డోలా ఓబులమ్మ రమణ తీవ్రవాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. మేము నీలాగా ఎవరు పేరు చెప్పుకొని గెలవలేదు సొంత ఇమేజ్తో గెలిచి రెండోసారి కౌన్సిల్ అడుగుపెట్టాం .... నీవా మాకు నీతులు చెబుతావా అంటూ కౌన్సిలర్ ఓబు లమ్మ విరుచు కుపడ్డారు. కౌన్సిల్ అనంతరం ఓబులమ్మ భర్త బిజెపి నాయకులు డోలా రాజా- ఒడ్డి సైతం కౌన్సిల్ హాలు చేరుకొని కౌన్సిలర్ జెసిబి రమణతో వాదనకు దిగా రు. నీకు దమ్ముంటే నీ వార్డులో మేము నిలబడి గెలుస్తాం... నీవు గెలవ గలవా అంటూ సవాల్ విసిరారు. దీంతో తోటి కౌన్సిల్ సభ్యుల తో పాటు పోలీసులు ఇరువురిని వారించి సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం మున్సిపాలిటిలో టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతిపై కౌన్సిల్ సమావేశంలో వాడీవేడీగా చర్చ జరిగింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సాయిప్రసాద్ వ్యవహారశైలిపై వైఎస్సార్సీపీ కౌన్సిల్ సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకురావడంతో సరెండర్ చేస్తూ కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి ఆమోదించింది. శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో కమీషనర్ ప్రమాద్ కుమార్ ఆధ్వర్యంలో చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధికి ఎంతో కృషి చేసిన తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుంటే మున్సిపల్ అధికారులు అనుమతి ఇవ్వక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 5ఏళ్ల పాటు పార్టీల కతీతంగా ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. నిభంధనల ప్రకారం చెలానాలు చెల్లిస్తే ఏపార్టీ వారైనా ఫ్లెక్సీలు కట్టుకునే అవకాశం ఇచ్చామన్నారు. ఇప్పుడు ఇలా మున్సిపల్ అధికారులు కూటమి పార్టీల నాయకులకు ఒత్తాసు పలకడం అన్యాయమన్నారు. మరికొంత మంది కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, గోరకాటి పురుషోత్తంరెడ్డి, పెణుజూరు నాగరాజు, గజ్జల శివ, ఎర్రగుంట భాగ్యలక్ష్మి, నీలూరి వెంకటరాముడు, చింతా యల్లయ్య, జేసీబీ రమణ తదితరులు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో మాస్టర్ ప్లాన్ రోడ్ల వివరాలు ప్రజలకు తెలియక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలందరికి మాస్టర్ ప్లాన్ రోడ్ల వివరాలను తెలియజేయాలన్నారు. పట్టణంలోని డివైడర్ల మధ్యలో చెత్తను వేసి మొక్కల సంరక్షణను మరచడం జరిగిందన్నారు. వీధిలైట్ల కొరత, పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని పై సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మాటీపీవో విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంకటాద్రిపల్లి గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాల గ్రామంలో ప్రధానోపాధ్యా యులుగా పనిచేస్తున్న బాలాజీ శుక్రవారం పదవి విరమణ చేయడం జరిగింది. పదవి విరమణ పొందిన ప్రధానో పాధ్యాయులు బాలాజీ భార్య మాధవి లతకు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ అధ్యక్షతన తోటి ఉపాధ్యాయులు, ఎంఈఓ మల్లారెడ్డి హరికృష్ణ ఆధ్వర్యంలో పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి ఉపాధ్యాయుని సేవలు పాఠశాలలకు లేకుండా పోతాయని బాధగా ఉందన్నారు. ప్రధానోపాధ్యాయులు బాలాజీ గతంలో బెలుగుప్ప మండలానికి ఎంఈఓ గా, ప్రధానోపాధ్యాయులుగా, కేజీబీవీకే స్పెషల్ ఆఫీసర్ గా మూడు పదవులు నిర్వహించడం జరిగిందని, తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు అనంతరం పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదవి విరమణ పొందడం బాధగా ఉందని, 40 సంవత్సరాలలో ఉపాధ్యాయులుగా 24 సంవత్సరాలగా ప్రధానోపాధ్యాయులుగా 16 సంవత్సరాలు ఉద్యోగ నిర్వహణలో ఎంతోమందిని విద్యార్థులను తీర్చిదిద్దానని, పాఠశాలలో 40సంవత్సరాలు ఎలా గడిచిపోయింది అని, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు సహాయ సహకారాలు మరువలేనని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు కమిటీ చైర్మన్ లో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బూదగవిలో 104 ఆరోగ్య సేవలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు రక్తహీనత నివారణకు పోషక విలువలతో కూడిన తాజా ఆకుకూరలు, కాయగూరలు మిళితమైన ఆహారాన్ని భోజనం గా తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పీ.వి అనికేత్ తెలిపారు. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూదగవి లో శుక్రవారం డాక్టర్ పీవీ అనికేత ఆధ్వర్యంలో గర్భవతులు, అనారోగ్య బాధితులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 104 వైద్య సేవలో భాగంగా గర్భవతులకు బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి, వారి బరువు, ఎత్తు పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. దాదాపు వందమంది బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, ఏఎన్ఎం షబానా బేగం, ఆశా కార్యకర్తలు మల్లమ్మ, లాల్ బి, డేటా ఎంట్రీ ఆపరేటర్ అంజలి పాల్గొన్నారు.

## 'వేల గొంతులు లక్ష డప్పులు' మహాప్రదర్శనను విజయవంతం చేయండి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** హాలో మాదిగ ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్షల డప్పులు మహాప్రదర్శనకై చలో హైదరాబాద్ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జే ప్రకాష్ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల ఐక్యమత్యంతో ఎస్సీ వర్గీకరణ అమలును సాధించుకుందాం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు సంపూర్ణ మద్దతునిద్దామని టైగర్ వన్నూరుస్వామి మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఫిబ్రవరి 7వ తేదీన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలుకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హైదరాబాద్ నడిబొడ్డున తలపెట్టిన వేల గొంతులు లక్షల డప్పులు మహాప్రదర్శనకై అన్ని ప్రజా సంఘాల నాయకులు, మాదిగ ప్రజలు, ఐక్యమత్యంతో ఎస్సీ వర్గీకరణ అమలను సాధించుకుందామని, సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం ఏడుగురుతో కూడిన ధర్మాసనంతో ఎస్సీ వర్గీకరణ అనుకూల తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సుప్రీంకోర్టు తీర్పును కూడ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమల పరచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అందుకు నిరసనగా అనంతపురం సత్యసాయి జిల్లాలో ఉన్న మాదిగ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, మాదిగ మహిళలు వేలాదిగా డప్పులతో హైదరాబాద్ నడిబొడ్డున వేల గొంతులు లక్ష డప్పులు మహాప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు పిలుపునివ్వడమైనది.

## చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

### - డిప్యూటీ తహసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్



**కూడేరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం రోజున సివిల్స్ రైట్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, ఏఎస్సై రామానాయుడు, ఎస్సి బాలుర హాస్టల్ వార్డెన్ టీ గురుప్రసాద్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని డిటి సూర్యకుమార్ యాదవ్ తెలిపారు. సమాజంలో జరిగే సామాజిక అసమానతలు గురించి వివరించారు, కుల వివక్షత, లింగ విభేదము, అంటరానితనము మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు అరికట్టాలని చదువు అందరికీ ఎంతో ముఖ్యమని యువత చెడు దారిన పడకుండా, పోషక పదార్థాలు కూడినటువంటి ఆహారాన్ని తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ చట్టాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల పింఛన్లు గురించి వివరిస్తూ, అత్యవసర సమయాలలో వాడాల్సినటువంటి డైల్ 100, 108 అంబులెన్స్ 104 అంబులెన్స్, సైబర్ మోసాలు వంటి విషయాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలితమ్మ, మరియు వీఆర్వోలు తదితర రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## నేడు గుండనాగప్ప స్వామి సంప్రోక్షణ, నాగ ప్రతిష్ట



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొర్రకోడు, చోళసముద్రం గ్రామాల మధ్యలో ఉన్న అతిపురాతనమైన గుండ నాగప్ప స్వామి మహోత్సవాన్ని ఫిబ్రవరి నెల ఒకటి, రెండు తేదీలలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు గుండు నాగప్ప స్వామి భక్త భజన బృందం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ కాలంనాటి గుండు నాగప్ప దేవస్థానము చాలా పురాతనమైన దేవస్థానం, రెండు గ్రామాలైన కొర్రకోడు, చోళసముద్రం రోడ్డు మార్గం మధ్యలో ఒక పెద్ద రాతిగుండకు నాగసర్పములను గుండుకు మలచడం జరిగింది.నాగుల చవితి నెల అంతయు స్వామికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల వాళ్ళు మరియు ఎక్కువ మహిళలు నాగుల చవితి రోజు అందరు ఇక్కడే పాలు పోసి స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు. ఇక్కడ గుండ నాగప్ప స్వామిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని, మంచి జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు మహిళలు నమ్మకమని అన్నారు. అయితే ఈమధ్య దేవస్థానం అభివృద్ధిలో భాగంగా స్వామికి చుట్టూ నాగలకట్ట నిర్మాణం, కరెంటు సౌకర్యంతో పాటు నీటి సౌకర్యం, లైట్స్ సౌకర్యం కొత్తగా ఏర్పాటు చేయడమైనదని తెలుపుతూ అందులో భాగంగా గుండు నాగప్ప స్వామికి రెండు రోజులపాటు అనగా శనివారం, ఉదయం 8 గంటల నుండి పూజా కార్యక్రమాలు మొదలవుతాయని ఆదివారం ఉదయం 11 గంటల నుండి అన్నదాన కార్యక్రమం ఉంటుందని కావున భక్తాదులు శనివారం ఆదివారం రెండు రోజులు కార్యక్రమాలలో భక్తులు పాల్గొనాలని వారు కోరారు. అలాగే గుండు నాగప్ప స్వామి అభివృద్ధి పనులు చేపడుతుంటే అక్కడ పెద్ద నాగసర్పం ప్రత్యక్షమైందని, దాదాపు గంటలు తరబడి అక్కడే తిరుగుతూ ఉన్నదని, గ్రామ ప్రజలు తెలియజేస్తూ నిజముగా ఇక్కడ దేవుడు ఉన్నాడని భక్తుల నమ్మకంతో విశ్వసిస్తున్నారు.

## వైభవంగా జిల్లా పరిషత్ పాఠశాలలో సరస్వతి, గణపతి విగ్రహాల ప్రతిష్ట

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతి దేవి , వినాయక విగ్రహ ప్రతిష్ట పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించబడింది. బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి వారి చేతుల మీద 1958లో ప్రారంభించడం జరిగిందని ఆలాంటి చరిత్ర కలిగిన పాఠశాలలో చదువుకున్న విద్యార్థులమని మేము ఆ పాఠశాలకు ఏంత చేసినా తక్కువే అని పూర్వ విద్యార్థులైన మేము చదువుకున్న 'బడి రుణం తీర్చుకుందాం' అనే మంచి ఉద్దేశంతో ఈ స్కూలుకి సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నామని. ఇప్పటికే ఈ స్కూల్ నందు ఎన్నో అభివృద్ధి కార్యక్రలు జరుగుతున్నాయని అందులో మేము పాల్గొనడం జరిగిందని శుక్రవారం జైపూర్ నుంచి తెచ్చిన పాలరాతి చదువుల తల్లి "సరస్వతి మాత" విగ్రహం మరియు దేవతల అధిపతి అయిన 'గణపతి విగ్రహంను' పాఠశాల ఆవరణంలో పూర్వ ఉపాధ్యాయులు పురోహితులు మదన్మోహన్ శాస్త్రి చేతులమీదుగా పూజా నిర్వహించి ఘనంగా ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు మల్లారెడ్డి, హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఉపాధ్యాయు లు కమిటీ చైర్మన్ పూర్వ విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పేద నిరుద్యోగులకు కేవలం 117 బిసి కార్పొరేషన్ రుణాలు సరి కాదు

### వందలాది మంది నిరుద్యోగులు ఉండడం వలన 1000 బీసీ రుణాలను ఇవ్వాలి

### ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నహీం అహ్మద్‌కు వినతిపత్రం అందజేత

### ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీకృష్ణ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణం మున్సిపల్ కమిషనర్ నహీం అహ్మద్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీకృష్ణ మాట్లాడుతూ మ్యూజిక్ కార్పొరేషన్ రుణాలు గత ఐదు సంవత్సరాలుగా ఉండలేదు తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉపాధి కలిగేటట్టుగా బీసీ కార్పొరేషన్ రుణాలు వదిలారు ఇది నిరుద్యోగులు మంచిదే ఉపాధి కూడా యువతకు దొరుకుతుంది గుంతకల్లు పట్టణంలో అధికారంగా 40000 ఇల్లు ఉన్నాయి అనధికారంగా కొన్ని ఉన్నాయి. గుంతకల్ పట్టణంలో జనాభా ఓటిన లక్ష ఉన్న కేవలం 117 బీసీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడానికి అధికారులు చెప్పడం జరిగింది. కాబట్టి కనీసం 1000 మంది యువతను ఆదుకోవడానికి 1000 రుణాలు ఇవ్వాలని కోరుకుంటున్నాము అట్టడుగున ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ వారికి కూడా వెంటనే రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాము ఈ రుణాలలో లోపం లేకుండా అర్హులను దారిద్య రేఖకు దిగువ ఉన్న యువతకు న్యాయం చేయాలని ఎఐవైఎఫ్ అఖిల భారత యువజన సమాఖ్య గా డిమాండ్ చేస్తున్నాము. ఏ.ఐ.వై.ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు యశ్వంత్ ఎన్.వేణుగోపాల్ పట్టణ ఉపాధ్యక్షులు సాయి, పునీత్ ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు భార్గవ్ నందు తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## నిర్దేశిత కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని...

### రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు వినతి

### ఆర్థిక మంత్రి కేశవ్‌ను ఘనంగా సత్కరించిన పంచాయితీ కార్యదర్శి, వార్డు సభ్యులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో నిర్దేశిత కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పంచాయితీ గౌరవ సభ్యులు నిరంజన్ గౌడ్, ఎం రామాంజనేయులు, వేల్పుల వాసుదేవుడు, చేజాల ప్రభాకర్, మీనుగ రవి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కోరారు. సంబంధిత వినతి పత్రాన్ని వారు మంత్రికి అందజేశారు. పట్టణములోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్,తెదేపా నాయకులు ప్యారం కేశవానంద తో కలిసి వార్డు సభ్యులు ఆర్థిక మంత్రి కేశవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రిని వార్డు సభ్యులు శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. పట్టణంలో నిర్దేశిత కాయగూరల మార్కెట్ లేకపోవడంతో వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ అమ్మకాలు జరుపుతున్నారని తెలిపారు. ప్రధాన కూడలి గడియార స్తంభం, చర్చి సర్కిల్ వద్ద ప్రధాన రహదారి పొడువునా కూరగాయలు కొనుగోళ్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీంతో ప్రధాన కూడళ్లలో తీవ్రమైన రద్దీ ఏర్పడి వాహన రాకపోకలకు అంతరాయం నెలకొందని వాపోయారు. ప్రస్తుతం స్థానిక చికెన్ మార్కెట్ వద్ద కూరగాయల మార్కెట్ కు అనువైన పంచాయతీ స్థలం ఉన్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ కూరగాయల మార్కెట్ కు అనువుగా ఉంటుందని, వీలైనంత త్వరలో అక్కడ నిర్దేశిత కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు తమ వంతు కృషి చేయాలని విన్నవించారు. స్పందించిన ఆర్థిక మంత్రి కేశవ్ వీలైనంత త్వరలో అక్కడ కూరగాయల మార్కెట్ కు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కురుబ రమేష్, ఆటో శీను, బుడుబుక్కల గోపాల్, పార్టీ మైనార్టీ నాయకులు కట్టుబడి కలందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల




సందర్భంగా రాయదుర్గం జూనియర్ కళాశాల అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన తనిఖీ అధికారి వై విశ్వనాథరెడ్డి మోటార్ వాహనాలా తనిఖీ అధికారి వై.విశ్వనాథ రెడ్డిచే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రహదారి భద్రత అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో రాయదుర్గం ఎస్ఐ బాలరాజు కళాశాల ప్రధానోపాధ్యాయురాలు, ఎన్ ఎస్ ఎస్ అడ్వైసర్ మరియు దాదాపు 200మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఎంవీఐ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలోను 18 సంవత్సరాల వయస్సు పూర్తి కాకుండా వాహనములు నడపకూడదని. 18 సంవత్సరాలు నిండిన వారు తమకు దగ్గరలో ఉన్న ఆర్‌టిఓ ఆఫీసు నందు సంప్రదించిన యెడల వివిధ రకాలైన ట్రాఫిక్ సిగ్నల్లు, పాటించవలసిన నియమాలు మొదలగు వాటి మీద మీకు అవగాహనా ఇవ్వడం జరుగుతుంది. అవగాహనా తరువాత కంప్యూటర్ మీద వివిధ రకాల ప్రశ్నలతో ఎల్ ఎల్ ఆర్ పరీక్షా నిర్వహించబడును. అది ఉతీర్ణులు ఐన తరువాత ఆ ఎల్ఎల్ఆర్ 6నెలల పాటు చెల్లు బాటులో ఉండును మరియు 30 రోజుల తరువాత మీరు డ్రైవింగ్ టెస్టు కు అర్హులవుతారు. అప్పుడు వాహనము నడపడములో పూర్తి మెలకువలు నేర్చుకున్న తరువాత ఆర్‌టిఓ ఆఫీసుకు వెళ్లిన యెడల మీకు తగు పరీక్ష నిర్వహించి డ్రైవింగ్ లైసెన్సు జారీ చేయడం జరుగుతుంది. అట్టి డ్రైవింగ్ లైసెన్సు ఉన్న వాళ్ళు మాత్రమే వాహనములు నడపడానికి అర్హులు అని తెలియజేశారు. ద్విచక్ర వాహనములు నడుపువారు తప్పని సరిగా హెల్మెట్ ధరించవలెనని ఆలా ధరించని పక్షంలో ఆర్‌టిఏ అధికారులు కానీ పోలీసు అధికారులు కానీ తనిఖీల సమయములో గమనించిన యెడల లైసెన్సు తాత్కాలికంగా రద్దు చేయటమే కాకుండా అపరాధ రుసుము విధించబడుతుంది అని పేర్కొన్నారు. అలాగే కారు నడిపే వారు తప్పని సరిగా సీట్ బెల్టు ధరించవలెను అని అంతే కూండా ఎటువంటి మత్తు పదార్థాలు కానీ మద్యము కానీ సేవించి వాహనము నడపకూడదు మరియు తప్పని సరిగా అన్ని రకాల ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించవలనేని తెలియజేశారు.



## నేటితో ముగిసిన పశువైద్య శిబిరాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామం నందు పశువైద్య శిబిరం నిర్వహించి, పశువులకు, గొర్రెలకు మేకలకు నట్టల మందులు, మినర ల్ మిక్చర్, హార్మోన్ ఇంజక్షన్లు, ఆయింట్మెంట్ లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఉచితంగా చూడి పరీక్షలు, గర్భకోశ పరీక్షలు, చికిత్సలు చేయడం జరిగింది. అలాగే ఆవులన్న గ్రామంలో డాక్టర్ స్రవంతి పశు వైద్య శిబిరం నిర్వహించారు. వీరాంజనేయ కొట్టాల గ్రామంలో కూడా ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది. 3 గ్రామాల్లో సాధారణ చికిత్స చేసిన పశువుల సంఖ్య-113, చికిత్స చేసిన గొడ్డు మోతు పశువుల సంఖ్య-27, కృత్రిమ గర్భధారణ చేసిన పశువుల సంఖ్య-06, చూలు పరీక్షలకు నిర్వహించిన పశువుల సంఖ్య-25, నట్టల నివారణ మందులు తాపిన పెద్ద పశువుల సంఖ్య-436, దూడల సంఖ్య-37, గొర్రెలు మరియు మేకల సంఖ్య-2690, వ్యాధి నివారణ టీకాలు వేసిన జీవాల సంఖ్య-1098, లబ్ధి పొందిన రైతుల సంఖ్య-98. ఈ కార్యక్రమంలో ఉపస వైద్యుడు రమేష్ ఆవులను సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, టిడిపి నాయకులు వెంకట నాయుడు, రాధాకృష్ణ వాసుదేవ, పశువైద్య సిబ్బంది మారుతి, విజయ్ కుమార్, అనిల్ కుమార్, చంద్రశేఖర్, సుధాకర్ నాయక్, ఎర్రి స్వామి, అశోక్, మారుతి, మజ్జిగ ఎర్రి స్వామి, బంధుక రవితేజ, వంశీకృష్ణ, సుదర్శన్ రవికుమార్, పూర్ణిమ, పశు సంపద కలిగిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలు చాలా విలువైనవి..

**వారిని కాపాడే బాధ్యత మనందరిపై ఉంది**

**బ్లాక్ స్పాట్ కు సంబంధించిన పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురము మేజర్ న్యూస్:**ప్రజల జీవితాలు చాలా విలువైనవని, వారిని కాపాడే బాధ్యత మనందరిపై ఉన్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్డిటి స్టేడియం వద్ద గల వంతెనకు మరమ్మత్తు కార్యక్రమాలు త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతపురం ఆర్టీసీ రీజినల్ పరిధిలో 803 డ్రైవర్లు ఉన్నారని, వారిలో గత మాసంలో 296 మందికి నైపుణ్యంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఏపీఎస్ఆర్టీసీ ప్రతి 6 నెలలకోసారి రోడ్డు భద్రతకు సంబంధించి ఏపీఎస్ ఆర్టీసీ వృత్తిపరమైన శిక్షకులు , కన్సల్టెంట్లు అయిన మహమ్మద్ హనీఫ్ , జెవి రావుతో ప్రమాదానికి గురయ్యే డ్రైవర్లు మరియు సుదూర డ్రైవర్లకు శిక్షణను ఇవ్వడం జరుగుతున్నదని ఏపీఎస్ఆర్టీసీకి ఆర్ఎం సుమంత్ తెలిపారు. ఇంకనూ శిక్షణ ఇవ్వవలసిన వారికి కూడా శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఆర్టీసీ వాహనం ద్వారా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని రీజనల్ మేనేజర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ శాఖ వారిచే నిర్వహిస్తున్న రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమాలు కొత్తగా విభిన్నంగా విద్యార్థులకు, ప్రజలకు అర్థం అయ్యేవిధంగా ఉండేలా చూడాలని, మనం చేసే కార్యక్రమాలను వారిలో స్ఫూర్తిని నింపే విధంగా ఉండాలని, అలాంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని అడిషనల్ ఎస్పీకి సూచించారు. జిల్లా వ్యాప్తంగా కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించాలని, మీడియా, సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ఎప్పటికప్పుడు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలని పోలీసు, రవాణా శాఖల అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 3 తేదీన ఉదయం 9.30 గంటలకు జిల్లా లోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. అనంతపురం నగరంలో 206 సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించిన టెండర్లను పూర్తి చేసి ఫిబ్రవరి 15 నాటికి ఇన్స్టాలేషన్ పూర్తి చేయాలని, లేనిపక్షంలో మీపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్, గుంతకల్, కళ్యాణదుర్గం, తాడిపత్రి పట్టణ, మండలాల పరిధిలోని 37 ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, ఈ బ్లాక్ స్పాట్లలో లైటింగ్, హైమాక్స్ లైట్స్, బోర్డ్, ఇనుప గ్రిల్స్, బోర్డ్, సిగ్నల్ లాంటివి, సైన్ బోర్డులను 15 రోజుల లోపల పూర్తిచేయాలని, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం డ్రోన్ ద్వారా ఫోటో చిత్రీకరణ చేసి బ్లాక్ స్పాట్లలో గుర్తించి వివిధ కార్యక్రమాలను చేపట్టినందుకు అభినందించారు. ఈ రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలకు సంబంధించి నిధుల కొరత ఉంటే తనతో చర్చించి, నివేదికలు తయారుచేసి పంపాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు గుర్తించిన 37 బ్లాక్ స్పాట్లను పూర్తి చేసి తర్వాత జరగబోయే సమావేశంలోఫోటో ద్వారా చూపించాలని, ప్రతిరోజు దీనిని పర్యవేక్షించాలని డిటిసిని ఆదేశించారు. అలాగే మన జీవితం, మన కుటుంబ సభ్యుల జీవితం ఎంత ప్రాధాన్యతో, అదేవిధంగా ప్రజల ప్రాణాలు ముఖ్యమని, యాక్సిడెంట్ అంటేనే అనుకోకుండా జరగడం , అదేవిధంగా ప్రమాదాన్ని దేనివల్ల నివారించొచ్చు అని గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం మన బాధ్యతగా చూడాలని అధికారులకు సూచించారు. వివిధ బ్లాక్ స్పాట్ కు సంబంధించిన పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులకు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఇలియాస్ భాష, డి.ఎస్.పి శ్రీనివాసరావు, డిటిసి వీర్రాజు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్.అండ్.బి ఈఈ, నేషనల్ హైవే అధికారులు, ఆర్డిటి కోఆర్డినేటర్, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గద్దర్ 77వ జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాలల ముద్దుబిడ్డ, విప్లవ వాగ్గేయకారుడు, సామాజిక విప్లవకారుడు, రచయిత గుమ్మడి గద్దర్ అణగారిన వర్గాల బాగు కోసం ఎన్నో ప్రజా పోరాటాలు చేశారని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు గద్దర్ 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలితో కలిసి ఆసుపత్రిలో ఉన్న రోగులకు వారి సహాయకులకు పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. గద్దర్ అనగారిన అట్టడుగు వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు ఎం సుశీల, నాగ శంకర్, స్టాఫ్ నర్స్ సుజాత, ఏఎన్ఎం సుకన్య,తెదేపా జిల్లా ఎస్సీ సెల్ నాయకులు రవీంద్రబాబు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం...

**వాటిని అరికట్టడం మనందరి బాధ్యత**

**గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక (1994) చట్టంపై విద్యార్థినులకు అవగాహన**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని నియంత్రించడం మనందరి బాధ్యత అని హెల్త్ ఎడ్యుకేటర్ యు వెంకటరమణ తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.వి అనికేత్ ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ ఉరవకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల లో విద్యార్థినులకు బాల్య వివాహాలు, బాల్యవివాహాల నిరోధక చట్టం (2006)పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ పురుష నిష్పత్తిలో గణనీయమైన తేడా ఉందని గుర్తు చేశారు. స్త్రీల నిష్పత్తి తగ్గడానికి ప్రధాన కారణం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మగ పిల్లవాడే వారసుడు, వంశోద్ధారకుడు అనే భావన కలిగి ఉండటమే అని తెలిపారు. బావి భారత పౌరులుగా మీరు మీ కుటుంబాన్ని, సమాజాన్ని మార్చాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా , చేయించుకున్నా ప్రోత్సహించినా అలాంటి వారికి జైలు శిక్ష తోపాటు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు ఆడబిడ్డలను వారసురాలుగా స్వీకరించినప్పుడే స్త్రీల నిష్పత్తి మగవారితో సమానమవుతుందని, కాబట్టి మీరే కుటుంబ సభ్యులను, సమాజా న్ని చైతన్య పరచాలని చెప్పారు. స్త్రీల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించకుండా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో భాగంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భేటీ బచావో, బేటి పడావో అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆడబిడ్డను కాపాడుకుందాం, ఆడబిడ్డను చదవనిద్దాం, ఆడబిడ్డను ఎదగనిద్దాం అన్న గొప్ప సంకల్పంతో పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో స్త్రీ రకరకాల పాత్రలను పోషిస్తూ మానవజాతి మానుగడకు ఎంతో ఉపయోగపడుతున్నారని, అలాంటి స్త్రీని అనగ దొక్కడమే కాకుండా అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అబార్షన్ చేయించుకుని ఆడ శిశువు అని తెలుసుకొని బృణ హత్యలకు పాల్పడుతున్నారని, దీంతో సమాజాన్ని అమ్మ లేని అనాధగా మారుస్తున్నారని వివరించారు. ఈ సమాజానికి స్త్రీ భార్యగా కావాలి, తల్లిగా కావాలి, సోదరిగా కావాలి కానీ కూతురుగా అవసరం లేదా అని అవగాహన కల్పించారు. బాలికలు కూడా బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత విద్య అభ్యసించి మంచి ఉద్యోగాల్లో చేరాలని సూచించారు. ఆడపిల్లలు నిర్దేశిత వయస్సు 18 ఏళ్ళ లోపు పెళ్లిళ్లు చేసుకోరాదని, బాల్య వివాహాలతో వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్ఞాన ప్రసూన, ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు, ఆరోగ్య సహాయకులు ఎం. ప్రసాదరావు, ఎం నాగరాజు, ఎంఎల్హెచ్ పి సులోచన, పాఠశాల స్టాఫ్ నర్స్ బ్యూలా, ఆశ కార్యకర్తలు, గురుకులం విద్యార్థినులు పాల్గొన్నారు.






# హద్దులు మీరుతున్న విద్యార్థి సంఘం నాయకులు

**సమస్యపై ధర్నా చేసి పై అధికారులకు తెలపాల్సింది పోయి కళాశాలలో దౌర్జన్య కాండ**

**శాంతియుతంగా కళాశాల యాజమాన్యంతో మాట్లాడి సమస్యను తీర్చాల్సింది పోయి యువకుల అత్యుత్సాహం**

**కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారంటూ కళాశాల సామాగ్రి ధ్వంసం**

**దాదాపు రూ.12లక్షలు విలువ చేసే కళాశాల సామాగ్రి నాశనం**

**ఆదర్శంగా నిలవాల్సిన వారే ఇలా చేస్తే విద్యార్థుల పరిస్థితి ఏంటి ?**

**ఇలాంటి వారిపై రాష్ట్ర నాయకులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే...**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** విద్యార్థి సంఘం నాయకులు అంటే ఎంతో మంది విద్యార్థులకు గుండె ధైర్యం. ఎందుకంటే విద్యార్థుల సమస్యలపై ముందుండి పోరాటాలు చేసి వారి సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారు కనుక. అలాంటి నాయకులు ఆలోచనతో పనులు చేసి ఆదర్శంగా నిలవాల్సింది పోయి కొందరు ఆవేశంతో ప్రవర్తిస్తున్నారు. దానికి ఉదాహరణ ఇది...

**రూ.12లక్షలు విలువ చేసే సామాగ్రి ధ్వంసం :** గుంతకల్లు పట్టణంలోని తిమ్మాపురం గ్రామ పరిధిలో ఉన్నటువంటి శ్రీ పద్మావతి వెంకటేశ్వర ఆయుష్ మెడికల్ కళాశాలలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారంటూ ఏఐఎస్ఎఫ్ నాయకులు కొద్ది రోజుల కిందట ధర్నా చేశారు. ధర్నా చేస్తున్నప్పుడు కళాశాల యాజమాన్యం అందుబాటులో లేకపోవడంతో ఎంతసేపటికి కళాశాల సిబ్బంది కూడా ఎవరు రాకపోవడంతో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆవేశానికి లోనై అక్కడ ఉన్నటువంటి సామాగ్రిని ద్వంశం చేశారు. కళాశాలలోనే బయోమెట్రిక్ మిషన్, జిరాక్స్ మిషన్, గదులకు ఏర్పాటు చేసిన గాజు గ్లాసులను, తలుపులను పగలగొట్టారు. గదిలో ఉన్నటువంటి గాజు గ్లాసులను పగలగొట్టేటప్పుడు లోపల మహిళా సిబ్బంది ఉండటంతో వారికి దెబ్బతగిలి రక్తం కూడా వచ్చింది. వీరు ఆవేశంతో ధ్వంసం చేస్తుంటే అక్కడ ఉన్నటువంటి కొందరు విద్యార్థులు వీరిని వేడుకున్న వారి మాటలు లెక్కచేయకుండా కళాశాలలో మొత్తం 12 లక్షల విలువ చేసే సామాగ్రిని ధ్వంసం చేశారు. అక్కడున్న సిబ్బంది 100కు డయల్ చేయడంతో అక్కడికి పోలీసులు వెళ్లడంతో కొందరు నాయకులు పరారీ అయ్యారు.

**తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు - రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ :** ఆయుష్ మెడికల్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గొడవ చేస్తున్నట్లు 100కు డయల్ రావడంతో హుటాహుటిన సిబ్బందితో కళాశాలకు వెళ్ళాం. కళాశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు వెంకటేష్ నాయక్, వినోద్ అనే ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. అందులో మిగతా కొందరు కూడా ఉన్నట్లు తెలిసింది వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటాం. తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు. ఏవైనా సమస్యలు ఉంటే శాంతియుతంగా పోరాటాలు చేయాలి.





## దళిత గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలి...

### - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు

**అనంతపురం విద్య/అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కరువు ప్రాంతమని అన్ని దళిత గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించి, వలసలు నివారించాలని, నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని, పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామములోని దళిత కాలనీవాసులకు ఉపాధి హామీ పనులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ ఏపీవో అధికారులను కోరుతున్నప్పటికీ కొన్ని సంవత్సరాల నుంచి వాళ్లకి కల్పించలేదు. రెండు నెలల క్రితం ఎల్లుట్ల గ్రామ ప్రజలు ఉపాధి లేక వలసలు వెళుతూ పుట్లూరు మండలం ఎలుట్ల గ్రామంలో దళిత ప్రజలకు ఉపాధి లేక దాదాపు 45 కిలోమీటర్లు ఉపాధి కొరకు వెళ్లి వస్తుండగా గార్లదిన్నె మండల సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి 8 మంది దళిత కూలీలు చనిపోవడం జరిగింది. ఇలాంటి సంఘటనలు పుట్లూరు మండలంలో జరగడం ఇది మూడవసారి కావున ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఉపాధి హామీ పనులు కల్పించాలని డ్వామా పిడిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చెన్నోళ్ల తిరుపాల్ కోరారు. పిడి పిడి వెంటనే స్పందిస్తూ మండల ఏపీఓ కి ఫోన్ చేసి రేపటి నుంచి ఎల్లుట్ల దళిత కాలనీవాసులకి ఉపాధి హామీ పనులు కల్పించాలని తెలియజేశారు. దళితులపై వివక్షత చూపిస్తూ ఉపాధి పనులు కల్పించని ఎల్లుట్ల ఫీల్డ్ అసిస్టెంట్ ఏపీవో ను వెంటనే సస్పెండ్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుళ్లాయప్ప, జిల్లా అధ్యక్షులు లింగమయ్య ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు తూముచెర్ల సాకే నరసింహులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని ఎర్ర వంక పల్లి తండా నందు శుక్రవారం పౌర హక్కులపై తండా వాసులతో అవగాహన సదస్సు నిర్వహిం చారు. సదస్సులో తాసిల్దార్ రంగ నాయకులు, సీఐ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు మాట్లాడుతూ తండావాసులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎక్కడైనా మీరు వివక్షకు గురైతే తమకు తెలపాలని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని వివరించారు. అందుకోసమే ప్రతి నెల చివరి రోజున ఎస్సీ ఎస్టీ కాలనీలో పౌర హక్కులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతోందని వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## కాబోయే మున్సిపల్ చైర్మన్ కు గజమాలతో ఘన సన్మానం



హిందూపురం మేజర్ న్యూస్: ఈనెల 3న జరిగే హిందూపురం మున్సిపల్ నూతన చైర్మన్ గా నియమితులు కానున్న నేపథ్యంలో 6వ వార్డు టిడిపి కౌన్సిలర్ డి.ఈ.రమేష్ ను సమాజ సేవకులు లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ గజ పూల మాల తో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ విజయానికి మద్దతు పలికే మెజార్టీ కౌన్సిలర్ సభ్యులను పెనుగొండ ప్రాంతంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో మకాం వేశారు. ఇప్పటికే టిడిపి కౌన్సిలర్ డి ఈ రమేష్ మున్సిపల్ చైర్మన్ పీఠం అధిరోహిస్తున్నారని ప్రచారం ఊపందుకుంది.ఈ నేపథ్యంలో ముందస్తుగానే లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ డి ఈ రమేష్ ను కలిసి గజమాల తో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యదర్శి శ్రీనివాసరావు, బాలాజీ, నాయకులు కౌన్సిలర్లు, పాల్గొన్నారు.



# రోడ్డెక్కిన విద్యార్థి సంఘాలు

### - చరణ్ ఆత్మహత్యపై సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి - విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలి

### - ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**కొత్తచెరువు మేజర్ న్యూస్ :** అనంతపురంలో నారాయణ కళాశాలలో విద్యార్థి చరణ్ ఆత్మహత్యకి కారకులైన వారిని కఠినంగా శిక్షించి, చైతన్య నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీ సత్యసాయి జిల్లాలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను బంద్ చేయించారు. శుక్రవారం వైయస్సార్ విద్యార్థి విభాగం, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్బి, ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు కొత్తచెరువు నెహ్రూ సర్కిల్ లో ధర్నా నిర్వహించారు. కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేశారు. మంత్రి నారాయణను భర్తఫ్ చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి ఐక్య విద్యార్థి సంఘం నాయకులు పురుషోత్తం, అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురంలో నారాయణ కళాశాలలో చదువుతున్న చరణ్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి కళాశాల యాజమాన్యంపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. తక్షణమే ఆ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు నాగార్జున, పవన్ మాట్లాడుతూ.. కళాశాల యాజమాన్యం వేధింపుల వల్ల విద్యార్థి ఆత్మహత్య చేసుకుని 11రోజులు అవుతున్నా పోలీసులు కేసు ఇంతవరకు నమోదు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నారాయణ మంత్రి అవడమే కారణమా అని మండిపడ్డారు. విద్యార్థులు మరణిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదా అని ఆవేదన



చెందారు. వెంటనే దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు అరుణ్ రెడ్డి, ఏఐఎస్బి నాయకుడు పోతలయ్య, ఏఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ చరణ్ ఆత్మహత్యకు కారణం నారాయణ విద్యాసంస్థల యాజమాన్యమే అన్నారు. తక్షణమే వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఘటనపై స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా మంత్రి నారాయణను బర్త్ రఫ్ చేసి ఆత్మహత్య చేసుకున్న చరణ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించి పెద్ద ఎత్తున విద్యార్థులతో తరలివెల్లి మంత్రి నారాయణ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు హరి ప్రసాద్, విష్ణు , రాజ, సాయి గౌతం, చరణ్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో నిర్వహించే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫీజుపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - నియోజకవర్గ వైసీపీ నాయకులకు పిలుపునిచ్చిన వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప

**మడకశిర, మేజర్ న్యూస్ :** విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టేసిన కూటమి ప్రభుత్వ వైకరిని నిరసిస్తూ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఫిబ్రవరి 5 న జిల్లా కేంద్రం పుట్టపర్తిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫీజు పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప తెలిపారు. స్థానిక పట్టణం లోని వైస్సార్ సర్కిల్ వద్ద శుక్రవారం వైస్సార్సీపీ ఫీజు పోరు గోడ పత్రాలను ఈరలక్కప్ప విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కేంద్రం లో ని పుట్టపర్తి లో నిర్వహించే ,వైస్సార్సీపీ పార్టీ ఫీజు పోరు కార్యక్రమానికి నియోజకవర్గాలలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజాప్రతినిధులు ,విద్యార్థుల తల్లిదండ్రులు ,కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైస్సార్సీపీ నాయకులకు ఈరలక్కప్ప సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైస్సార్సీపీ అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహ మూర్తి,మండల ఎంపీపీ కవిత సత్యనారాయణ,రాష్ట్ర వక్కలిగా అనుబంధ కమిటీ అధ్యక్షులు రంగే గౌడ్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5 న జిల్లా కేంద్రం పుట్టపర్తిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫీజు పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప తెలిపారు. స్థానిక పట్టణం లోని వైస్సార్



సర్కిల్ వద్ద శుక్రవారం వైస్సార్సీపీ ఫీజు పోరు గోడ పత్రాలను ఈరలక్కప్ప విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కేంద్రం లో ని పుట్టపర్తి లో నిర్వహించే ,వైస్సార్సీపీ పార్టీ ఫీజు పోరు కార్యక్రమానికి నియోజకవర్గాలలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజాప్రతినిధులు ,విద్యార్థుల తల్లిదండ్రులు ,కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైస్సార్సీపీ నాయకులకు ఈరలక్కప్ప సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైస్సార్సీపీ అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహ మూర్తి,మండల ఎంపీపీ కవిత సత్యనారాయణ,రాష్ట్ర వక్కలిగా అనుబంధ కమిటీ అధ్యక్షులు రంగే గౌడ్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి మాత ఆత్మార్పణ కార్యక్రమం..

### - పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట



తనకల్లు, మేజర్ న్యూస్ : ఆర్య వైశ్యుల కుల దైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ కార్యక్రమం పురస్కరించుకొని ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కుల గౌరవం కాపాడడం కోసం అగ్ని ప్రవేశం చేసి ఆత్మ త్యాగం చేసిన తల్లి వాసవి మాత అన్నారు. వంశ ప్రతిష్ట కోసం కన్య గానే ఆత్మాహుతికి సిద్ధపడిన వాసవి దేవి త్యాగాన్ని నిరంతరం స్మరించుకుంటున్నామన్నారు. వాసవీ మాతను కొలిస్తే సుఖశాంతులు, ఐశ్వర్యం నిండుగా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శోభా సువర్ణమ్మ, డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున రావు, ఎస్సై గోపి, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్యవైశ్యుల సంఘం సభ్యులు రామాంజనేయులు శెట్టి, నాగేంద్ర ప్రసాద్, ఆర్యవైశ్యులు కులస్తులు మహిళలు పాల్గొన్నారు.



## కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల యందు శుక్రవారం వాసవి కన్యక పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా యాడికి ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవ, పంచామృతాభిషేకము, లలితా సహస్రనామావళి, మణిద్వీప వర్ణన హెూమాది కార్యక్రమాలు అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం కుంకుమార్చన రథోత్సవం శుక్రవారపు ప్రత్యేక పూజలు, మహిళలకు పసుపు కుంకుమలు అందించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యాడికి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## డబురువారిపల్లిలో పౌర హక్కులపై అవగాహన



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని డబురువారిపల్లి గ్రామంలో ఎస్సై మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని ఎస్సీ కాలనీ వాసులతో నిర్వహించారు. కాలనీ వాసులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని తెలియ జేశారు. ఆకస్మాత్తుగా ఏమైనా సమస్యలు ఎదురైతే తమతో పాటు 100 కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అలాగే ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్ చోరీలు జరుగుతున్నాయని, మహిళలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే సైబర్ క్రై మ్ నేరాలపై సైతం కాలనీవాసులకు అవగాహన కల్పించారు . కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ను కలిసిన ఆలూరు సాంబశివారెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ :లండన్ పర్యటన ముగించుకొని బెంగుళూరులోని తన నివాసానికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని అనంతపురం జిల్లా వైఎస్ఆర్ సిపి నాయకుడు ఆలూరు సాంబశివారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లండన్ పర్యటన ముగించుకుని వచ్చిన వైఎస్ఆర్ సీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అనంతపురం జిల్లాలో మరియు శింగనమల నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయాలు గురించి పలు అంశాలను చర్చించినట్లు తెలియజేశారు.

## భక్తి శ్రద్ధలతో ఎలవగంప పూజలు

ఓబులదేవరచెరువు, న్యూస్:మండల పరిధిలోని బోయపల్లి గ్రామం లో మాఘమాసం లో శుక్రవారం శ్రీ అక్కదేవతల ఎలవ కార్యక్రమం బోయపల్లి గ్రామంలో పూజారి గంగులమ్మ గృహంలో శ్రీ అక్కదేవతల కలశ పూజ నిర్వహించి, అనంతరం ఉర ములు వాయిద్యాలతో గ్రామంలో ఉరములు వాయిద్యాలతో ఊరేగింపుగా శ్రీ అక్కదేవతల గుడి వద్దకు తీసుకెళ్లారు. ప్రతి ఇంటి నుంచి పసుపు, కుంకుమ, గాజులు పచ్చ సామాగ్రితో ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహిం చారు. గుడి వద్ద అక్కదేవతల ప్రతిమలుగా ఏడు మంది చిన్నారులు కు పసుపు, కుంకుమ, పూలు, చిన్నారులకు, సమర్పించి ఒళ్ళు నింపే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రూ. 8 లక్షలు సబ్సిడీతో పైలట్‌లకు, డ్రోన్ స్ప్రేయర్

### - క్లాస్ రూమ్ లో టీచర్లు మొబైల్ చూస్తూ కాలక్షేపంపై సర్పంచ్ ఫిర్యాదు

### - గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆటో చార్జీల క్రింద రూ.6000





అగళి మేజర్ న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది. ఎంపీపీ రేణుక కామరాజు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి జడ్పిటిసి సభ్యుడు ఉమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయిస్తామని పేర్కొన్నారు. ఆధార్ కార్డు మాదిరిగా ప్రతి రైతుకు ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా భూమి గల రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల రాయితీలు పంట నష్టపరిహారం పంటల బీమా వ్యవసాయ పనిముట్లు ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఉన్న రైతులు పొందవచ్చని తెలిపారు. మండలంలోని రైతులు పండించిన రాగి పంటను ఒక క్వింటాల్ రాగి ని రూ.4290 లతో ప్రభుత్వమే రైతు వద్దకు వచ్చి కొనుగోలు చేస్తుందని ఇందుకు అవసరమైన గోనె సంచులను సైతం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతు గ్రూపులో ఉండి చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యాన పంటలు వేరుశనగ వ్యవసాయ పంటలకు పురుగుల మందు పిచికారి చేయడానికి డ్రోన్ పైలెట్ ను తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు వాటా కింద రూ 2 లక్షల రూపాయలు చెల్లిస్తే రూ.8 లక్షల రూపాయల సబ్సిడీ ధరతో రూ.10 లక్షల విలువగల డ్రోన్ స్ప్రేయర్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 10వ తరగతి ఆపైన చదువుకున్న విద్యార్థులు ఆసక్తి కలిగిన వారు వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఆయన తెలిపారు. హైదరాబాదులో ఎయిర్ ఇండియా సంస్థ వారు 12 రోజులపాటు డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇస్తారని ఏవో తెలిపారు. అనంతరం ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ విద్యాశాఖలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని 171 జి ఓ ను రద్దు పరచి 3,4,5 తరగతులను రీబ్యాక్ చేస్తూ ఫౌండేషన్ స్కూలు విత్ అంగనవాడి, బేసిక్ ప్రైమరీ స్కూల్, మోడల్ ప్రైమరీ స్కూల్, హై స్కూల్ గా 4రకాలగా విభజించడం జరిగిందని తెలిపారు. మండలం లో మాడల్ ప్రైమరీ స్కూళ్ల కింద డొక్కలపల్లి, ఆ లూ డి, ఇనగలూరు, మధుడి,నరసాంభూది, హ నుమనపల్లి,ఇరిగేపల్లి,పి. బ్యా డిగెర, అగళి పాఠశాలలను ఎంపిక చేశామని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి 3 కిలోమీటర్ దూరం నుంచి హై స్కూల్ కు వచ్చే విద్యార్థులకు మండల వ్యాప్తంగా 83 మందికి ఏడాదికి 6000 రూపాయలను ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్ కింద వారి అకౌంట్లోకి జమ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా భవిత కేంద్రం కు వచ్చే 17 మంది విద్యార్థులకు ఆడవారికి ఏడాదికి రూ.5000 మగవారికి రూ.3000 రూపాయలను ఆటోచార్జి కింద అకౌంట్ లోకి జమ చేయడం జరుగుతుందన్నారు. హౌసింగ్ ఏఈ కిషోర్ కుమార్ మాట్లాడుతూ కొత్త ఇండ్లు మంజూరు కొరకు మండల వ్యాప్తంగా 2 0 5 3 మంది లబ్ధిదారులు అర్హులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు 2021 సంవత్సరం ఇందిరమ్మ పేస్ లో బేస్మెంట్ నిర్మించుకున్న వారు 74 మంది లబ్ధిదారులు ఉన్నారని వీరు మార్చి నెలాఖరు లోపు ఇంటి పూర్తి నిర్మాణం చేసుకుంటే రూ.1,80,000 బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు.ఆ తర్వాత ఆ ఇండ్లు రద్దవుతాయన్నారు. అనంతరం హల్లికె ర గ్రామ సర్పంచ్ ముద్ద రాజు మాట్లాడుతూ హల్లికె ర పాఠశాలలో క్లాస్ రూమ్ లో కొందరు టీచర్లు విద్యార్థుల ముందే ఎప్పుడు మొబైల్ లో రీల్స్, సినిమాలు చూస్తూ నవ్వుకుంటూ కాలక్షేపం చేస్తుంటారని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కు ఫిర్యాదు చేస్తూ నిలదీశారు. ఇదే పాఠశాలలో 20 మందికి సరిపడు అన్నం వండి 40 మంది విద్యార్థులకు పైగా అరకొరగ మధ్యాహ్న భోజనం వడ్డిస్తూ అర్ధాకలి తో విద్యార్థులు అల్లాడిపోతున్నారని గ్రామ సర్పంచ్ ముద్ద రాజు మండల విద్యాధికారికి తెలియజేశారు. ఐదుగురు టీచర్లు ఉంటే ఇద్దరూ లీవ్ లో ఉంటారని వచ్చిన ముగ్గురిలో మొబైల్ చూస్తూ ఎక్కువ సమయం గడుపుతుంటారని ఫిర్యాదు చేశారు.. సి ఎస్ డి టి భాగ్యమ్మ మాట్లాడుతూ రేషన్ కార్డులో మార్పులు,చేర్పులు తొలగించడం కొరకు ఇంకా వెబ్ సైట్ ఓపెన్ కాలేదని తెలిపారు.5 ఎకరాలు భూమి కలిగి ఆవులు ఉన్న చిన్న మరియు సన్నకారు రైతులు 10 సెంట్లు నుంచి 50 సెంట్లు వరకు పశుగ్రాసాన్ని పెంచుకోవచ్చని,50 సెంట్లు గడ్డి పెంపకానికి కూలీల వేతనం కింద రూ.15000 మెటీరియల్ ఖర్చు కింద రూ.17,000 మొత్తం 33 వేల రూపాయలు ఉపాధి హామీ పథకం కింద కింద ఇవ్వడం జరుగుతుందని ఏపీఓ శివన్న తెలిపారు. డాక్టర్ శివానంద మాట్లాడుతూ వికలాంగ పింఛన్ పొందుతున్న వారిని ఫిబ్రవరి 11వ తేదీ వారి వారి ఇంటికే వెళ్లి ఆరోగ్య సిబ్బంది నిజనిర్ధారణ కమిటీ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేస్తుందని తెలిపారు. 75 ఏళ్లు నిండిన వారికి ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన స్కీం కింద ఉచితంగా 5 లక్షల వరకు ఆసుపత్రిలో చికిత్స పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక కామరాజు జెడ్పిటిసి ఉమేష్ హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమం విజయవంతం కోసం గ్రామాల్లో విస్తృత ప్రచారం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే " లక్ష డప్పులు - వేల గొంతులు" కార్యక్రమం విజయవంతం కోసం అనంతపురం రూరల్ మండలం కురుగుంట ,సజ్జల కాలువ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే లక్ష డప్పులుబి వెయ్యి గొంతుల కార్యక్రమానికి అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున మాదిగలను తమ డప్పులతో వచ్చి ర్యాలీలో పాల్గొనేందుకు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి గ్రామాలలో మాదిగల నుంచి మంచి స్పందన వస్తుందని ఆయన అన్నారు.మొత్తం అనంతపురం రూరల్ నుంచి 115 డబ్బులు తో రెండు వాహనాలు బయలుదేరుతామని, డప్పు కళాకారులతో పాటు కార్యకర్తలు కూడా టిఫిన్ భోజనాలు ఏర్పాటు చేయనున్నట్లు దాస్ తెలిపారు.

## బిజెపి కార్యాలయ ప్రారంభోత్సవంను విజయవంతం చేయండి : ప్రభాకర్ రెడ్డి



నార్పల ,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలో ఫిబ్రవరి 2వ తేది ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు గుంజేపల్లి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నార్పల మండల కేంద్రంలోని దుగ్గుమర్రి రోడ్డు ప్రాంతంలో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, మాజీ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు, బిజేపి నాయకులు పాల్గొంటారని తెలిపారు. ప్రారంభోత్సవ అనంతరం దుగ్గుమర్రి రోడ్డు నుంచి ర్యాలీగా బిజేపి నాయకులు, కార్యకర్తలు తిక్కస్వామి గుడి వరకు వెళ్లి అక్కడ బిజెపి అసెంబ్లీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి నార్పల మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు.

## కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి సవితమ్మ



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం కోనాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ఎంపీ అంజనప్ప ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం మండల నాయకుల ద్వారా తెలుసుకున్న బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం జౌళి వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవితమ్మ 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్ఎన్ గోవింద్ రెడ్డి మారుతి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి ఆత్మార్పణ దినోత్సవం

### – పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

### – శ్రీరామ ఆలయ నిర్మాణానికై రూ.5 లక్షలు విరాళం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యులు నిర్వహించిన ఆత్మార్పణ దినోత్సవ వేడుకల్లో ఆహ్వానం మేరకు కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ విచ్చేశారు. మండల కన్వీనర్ రాజశేఖర్. ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు ఘన స్వాగతం పలికారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయకమిటి వారు ఎమ్మెల్యే ను సన్మానించి జ్ఞాపికను అందించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా అధికారికంగా గుర్తిస్తూ ఆత్మార్పణ దినోత్సవం గా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పలువురు ఆర్యవైశ్యులు మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన ఆర్యవైశ్య లను ఓట్ల కోసం వాడుకొని ఎలాంటి రాజకీయ పదవులను ఇవ్వకుండా మోసం చేశాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆత్మార్పణ దినోత్సవాన్ని రాజ్యాంగబద్ధంగా అధికారికంగా ప్రకటించడంలోని ఆర్యవైశ్యుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ని గమనించవచ్చని. కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ రామాలయ ఆలయ నిర్మాణంను పరిశీలిం చాలని మండల కన్వీనర్ రాజశేఖర్, మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, మాజీ ఆలయ చైర్మన్ పడుచూరి నగేష్ కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందిస్తూ ఆలయ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి వివరా లను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి 5 లక్షల రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఆలయ నిర్మాణానికి కృషి చేస్తారని హామీని ఇచ్చారు. శ్రీ రామాలయ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకులు కృష్ణ మోహన్ నాయుడు, తలమర్ల వాండ్ల పల్లి సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు, మాజీ ఎంపీపీ మాబు సాబ్, వాదుల పల్లి ఫక్రుద్దీన్, హోటల్ బాబు, ఆర్యవైశ్యుల సంఘ సభ్యులు. తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సైపుల్లా కుటుంబానికి రూ. కోటి ఆర్థిక సహాయం చేయాలి..

### – సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం, హీరేహాళ్ మండలం సోమలాపురం వద్ద నున్న రైల్వే స్టేషన్ ఐరన్ ఓర్ డంపింగ్ యార్డు లో గూడ్స్ రైలు ద్వార ఐరన్ ఓర్ ఎగుమతి దిగుమతులు జరుగుతున్నాయి. అక్కడ ఆపి ఉన్న టిప్పర్ కి గ్రీస్ కొట్టే సందర్భంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే వాహనం దగ్నమైడ్రైవర్ కం ఓనర్ మహమ్మద్ సైపుల్లా వాహనంలోనే మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు ప్రభుత్వాసుపత్రి కి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు మేము అండగా ఉన్నాం అంటూ భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యక్తి ప్రాణం పోయినా చుట్టుపక్క పరిసర ప్రాంతాల ప్రజలు గాని, మైన్స్ ఏజెన్సీ గాని ఆ యువకుడుని కాపాడడంలో పూర్తిగా విఫలం చెందారని , వీడియోలు తీస్తూ నిలబడ్డారే తప్ప రక్షించడంలో ఏమాత్రం కూడా ప్రయత్నించకపోవడం బాధాకరం అన్నారు. ఐరన్ ఓర్ తరలించే ప్రాంతంలో తగిన భద్రతలు పాటించకుండా మైనింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యం ప్రదర్శించడం దుర్మార్గం అన్నారు. వారికి ఆదాయం పై ఉన్న శ్రద్ధ , కార్మికుల మౌళిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించిడం పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మెయిన్స్ ఏజెన్సీ కు ఉందన్నారు. తక్షణమే ఆ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందజేసి ఆ కుటుంబానికి అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి , ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రెష్, ఏపీ రైతు సంఘం తాలూక కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు దుర్గన్న , కుమార్, నాగయ్య , హనుమంతు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే ట్రిప్పర్ ప్రమాదం లో మృతి చెందిన సైపుల్లా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున డిమాండ్ చేశారు.

## దరఖాస్తు చేసిన ప్రతి రైతుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి

### – రైతుల సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం – వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి



**అమరాపురం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను పట్టించుకోకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని శివరాం గ్రామం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ ఛార్జి చేయడానికి వచ్చిన జిల్లా విద్యుత్ అధికారులను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తీవ్ర ఇబ్బందులతో వ్యవసాయం చేస్తున్నటువంటి నియోజకవర్గ రైతులకు సక్రమంగా విద్యుత్ ను అందించి వారిని ఆదుకోవాలని, నియోజకవర్గ రైతుల సమస్యలను వినతి పత్రం ధ్వారా ఆయన విద్యుత్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన అధికారుల తో మాట్లాడుతూ, నియోజకవర్గ రైతులకు ప్రభుత్వం ట్రాన్స్ఫార్మర్లు అరకొరగా మంజూరు చేసిందని, అవికూడా సక్రమంగా రైతులకు అందడం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ఫార్మర్లు , ఇతర సామాగ్రిని అందించాలన్నారు. రైతులకు ఇటీవలే ఇచ్చిన ట్రాన్స్ఫార్మర్లు అధికార పార్టీ నాయకులకు ఇచ్చిన వాటిని తిరిగి స్వాధీనం చేసుకొని హేతుబద్ధంగా అర్హులైన వారికి కేటాయించాలని అధికారులను ఆయన కోరారు.ఇప్పటికే రైతులకు అందించిన ట్రాన్స్ఫార్మర్లకు అవసరమైన సామాగ్రి లేకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయన్నారు.అదేవిధంగా నిర్మాణం పూర్తి అయినా సబ్ స్టేషన్ లను వెంటనే చార్జ్ చేయాలని అదేవిధంగా కొత్తగా చార్జ్ చేసిన సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆయన కోరారు. అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును పగటిపూటే 9 గంటలు ఇవ్వాలన్నారు..రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన వినతిపత్రం ధ్వారా విద్యుత్ అధికారులను కోరారు. అనంతరం విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మాట్లా డుతూ, నాలుగు రోజుల్లో లో వోల్టేజ్ మరియు సరఫరాలో అంతరా యాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసి చార్జ్ చేసిన కదిరేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో తలెత్తిన సమస్యలపై సంబంధిత అధికారులతో సంప్రదించి శుక్రవారం నూతన సబ్ స్టేషన్ లో ఏర్పడిన సమస్య పరిష్కరించాలని కింది స్థాయి విద్యుత్ అధికారులను వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, రైతు ప్రతినిధులు దశనాథరెడ్డి అక్కంపల్లి నాగభూషణ్ ,రంగధాంరెడ్డి గుడ్డంపల్లి దేవరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 7న వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి తరలిరండి

### – విహెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్ తో సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వేల గొంతుల'తో మాదిగల భారీ ప్రదర్శనకు, జిల్లా వ్యాప్తంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరావాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా విహెచ్పిఎస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పెద్దన్న మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండ మాదిగ , ఉప కులాలకు తీరని అన్యాయం ద్రోహం మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవడానికి ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో లక్ష డప్పులు వేల గొంతులు భారీ ఎత్తున కార్యక్రమం కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది ప్రపంచచరిత్రలో మునుపెన్నడూ జరగని అతిపెద్ద బారి ఉద్యమం అని అందుకు మాదిగలు ఉప కులాలు డప్పులు ఇతర వాయుద్యాలతో సిద్ధం కావాలని పెద్దన్న పిలుపునిచ్చారు. 30 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం మాదిగలు చేస్తున్న పోరాటానికి అన్ని కులాలు తమ సంఘీభావం ప్రకటించడమే కాకుండ పాలుపంచుకుం టున్నాయని , ఇకనైనా స్వార్థపరుల మాటలు నమ్మకుండ ఫిబ్రవరి 7 లోగ తెలంగాణ ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు జానకి రామయ్య, కళ మండలి అధ్యక్షులు పుల్లన్న, విహెచ్పిఎస్ నగర కార్య దర్శి చెనరాయుడు బాలరాజు, ఎమ్మార్పీఎస్ మహిళ అధ్యక్షు రాలు జగ్గుల స్వతంత్ర కుమారి, విహెచ్పిఎస్ మహిళ నాయకురాలు రాప్తాడు సంధ్య, వరాలమ్మ ,ఈశ్వరమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



# తాడిపత్రి పట్టణాన్ని టెంపుల్ సిటీగా మారుస్తా

- శ్రీ కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి
- శ్రీ వాసవి మాత ఆత్మార్పణ రోజుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినందుకు ధన్యవాదాలు
- ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ తలుపుల సురేంద్రనాథ్





తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి పట్టణాన్ని టెంపుల్ సిటీ పేరు గా మారుస్తానని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలోని కడప రోడ్డు నందు ఐశ్వర్య విల్లాస్ దగ్గర శ్రీ కన్యకా పరమేశ్వరి మాత విగ్రహ ప్రతిష్టకు ఆర్యవైశ్యలు శ్రీకారం చుట్టారు.శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆర్యవైశ్యలు, సంఘసభ్యులు కలిసి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద నుండి కడప రోడ్ల విగ్రహ ప్రతిష్ట కు భూమి పూజ చేపడుతున్న స్థలం వద్దకు బైక్ ర్యాలీ తో చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఆయన సతీ సమేతంగా పట్టణంలోని మెయిన్ బజార్లో ఉన్న శ్రీ కన్య పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు.ఈ సందర్భంగా ఆయన ఆర్యవైశ్యులతో కలిసి టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి విగ్రహాన్ని ప్రతిష్టించడం ఊరికి శుభసూచక మని అని అన్నారు. అలాగే తాను కూడా పట్టణం నలువైపుల విగ్రహాలు ప్రతిష్టిస్తానని తెలపడం జరిగిందన్నారు. వీటిలో భాగంగా అనంతపురం రోడ్డు నందు శివుడి విగ్రహం నిర్మాణం జరుగుతుం దన్నారు. తాడిపత్రి పట్టణాన్ని రాబోయే రోజుల్లో టెంపుల్ సిటీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. అలాగే టూరిస్ట్ పార్కుగా రూపుదిద్దుతానని దీనికి ప్రజలం దరూ సహకరించాలని ఆయన కోరారు. హిందూ, ముస్లిం క్రిస్టియన్ అభివృద్ధి,ప రిరక్షణ కొరకై ప్రత్యేక కార్యచరణ చేపడు తున్నట్లు ఆయన తెలిపారు. తాను బతికు న్నంత వరకు ఊరికి సేవ చేస్తానని ఆయన తెలిపారు.

అనంతరం ఆర్యవైశ్య ప్రెసిడెంట్ తలుపుల సురేంద్రనాథ్ మాట్లాడుతూ శ్రీ వాసవి మాత ఆత్మార్పణ చేసుకున్న రోజుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినందుకు ఆర్యవైశ్య సభ్యులందరూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తాడిపత్రి మున్సి పల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. భారీ అంచనాలతో వాసవి మాత విగ్రహ ప్రతిష్ట చేపడుతున్నట్లు తెలిపారు .తమకు సహాయ సహకారాలు అం దించిన టువంటి పారిశ్రామికవేత్త సూర్య ముని, ఎస్ వి.రవీంద్ర రెడ్డికి, బాబు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగారెడ్డి కి ధన్యవా దాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘము ప్రెసిడెంట్ తలుపుల సురేంద్రనాథ్ , సెక్రటరీ అశ్వర్థ రంగయ్య, వైస్ ప్రెసిడెంట్ వంకదారి రాజా,ట్రెజరర్ కుప్పం రత్నమయ్య ,జాయింట్ సెక్రటరీ భూమా సుబ్రహ్మణ్యం, పాలకవర్గం మరియు ఆర్యవైశ్య సంఘము అనుబంధ సంస్థలు అధ్యక్షులు కార్యదర్శులు, ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.



# శిల్పారామాన్ని ప్రముఖ పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దండి

- వేసవిలో ఎక్కువ మంది పర్యాటకులు వచ్చేలా చూడండి
- శిల్పారామం ఏవో కృష్ణకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం
- నగర ప్రజలకు ఇది పిక్నిక్ స్పాట్ గా ఉండాలని ఎమ్మెల్యే సూచన

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం నగర శివారులోని నేషనల్ పార్క్ లో ఉన్న శిల్పారామాన్ని ప్రముఖ పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నగరంలో క్యాంప్ కార్యాలయంలో శిల్పారామం ఏవో కృష్ణతో ఆయన సమావేశం నిర్వహించారు. శిల్పారామంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులేంటి పర్యాటకులు రోజు ఎంత మంది వస్తున్నారు..వారికి తగిన విధంగా సౌకర్యాలు ఉన్నాయన్న అంశాల గురించి తెలుసుకున్నారు. వేసవి వస్తున్న నేపథ్యంలో మూడు నెలల పాటు పిల్లలు ఎక్కువగా శిల్పారామం వచ్చే అవకాశం ఉందన్నారు. నగరం చుట్టూ ప్రక్కల ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయని.. శిల్పారామం వారికి ఖచ్చితంగా నచ్చుతుందన్నారు. అందుకే ఇక్కడ పిల్లలు ఆడుకునే విధంగా, పెద్దల్ని ఆకర్షించే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. తాగునీరు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతపురం నగరంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల వారికి ఇది పిక్నిక్ స్పాట్ గా ఉంటుందన్నారు. జాతీయ రహదారికి సమీపంలో శిల్పారామం ఉందని..ఈ మార్గంలో నిత్యం వేలాది మంది ప్రయాణాలు చేస్తుంటారన్నారు. వీరికి శిల్పారామంలో ఉన్న ఆహ్లాదకర వాతావరణం తెలిస్తే.. కచ్చితంగా వారు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకు సంబంధించి పబ్లిసిటీ కూడా చేయాల్సిన అవసరం ఉందన్నారు. అక్కడ ఎలాంటి అవసరం ఉన్నా.. తనని సంప్రదించాలని ఏవోకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

# ఎంఈఓ-2 అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ..



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప చేతుల మీదుగా 2025 క్యాలెండర్ను శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా ఎంఈఓ 2 అసోసియేషన్ అధ్యక్షులు బుల్లే ప్రసాద్, ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా సంఘం నాయకులు, బి గోపాల్ వెంకటేష్, మహిళా నాయకు రాలు సంపూర్ణ ఎడి వన్ ఎడి టు, సూపర్డెంట్లు పురుషోత్త, ప్రసాద్, రిటైర్డ్ డైట్ ప్రిన్సిపల్ రామకృష్ణ ఆఫీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్య సంస్కరణల ప్రయాణం ఎటువైపు...

- సంస్కరణల పేరిట విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తే సహించం...
- ఏపీ ఎస్ ఈ సి కన్వీనర్, ఏపీ టిఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్
- ఏపీటీఎఫ్ 1938, డిటిఎఫ్, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ యు సంయుక్త ఆధ్వర్యంలో డీఈఓ కు వినతి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సంస్కరణల పేరిట విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తే సహించే ప్రసక్తే లేదని ఏపీటీఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక డిఈఓ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబుకు ఏపీ డీఎఫ్ 1938, డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు విద్యార్థి సంఘాల సంయుక్త భాగస్వామ్యంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ విద్యా సంస్కరణలను నిరసిస్తూ స్థానిక డిఇఓ కార్యాలయం ఎదుట బ్యానర్ ప్రదర్శన ద్వారా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గత ప్రభుత్వం జీవో నెంబర్ 117 ద్వారా తీసుకున్న చర్యలు పాఠశాల విద్యను నిర్వీర్యం చేశాయని, మరోసారి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు ద్వారా ప్రభుత్వ పనులను బలహీనపరిచే విధంగా ఉన్నాయన్నారు. 20 శాతం పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా మార్చడం అంటే 80 శాతం పాఠశాలల్లో అనాధ పాఠశాలలుగా మార్చడం అని వారు ప్రశ్నించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి రఫీ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, డిటిఎఫ్ నాయకులు జార్జ్, పురుషోత్తం, పిడిఎస్యు నాయకులు వీరేంద్ర, శంకర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కుల్లాయి స్వామి, వంశీ మంజు చందు, తదితర ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



# వాసవి ఆత్మార్పణ దినోత్సవం



పామిడి. మేజర్ న్యూస్ : పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహానికి భక్తులు క్షిరాభిషేకం చేశారు. మహిళలు వాసవి సహస్రనామ పారా యణం పఠించారు. అష్టోత్తర శతనామవాలి, కుంకుమార్చన చేశారు. ఈ సంవత్సరం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంను అధికారి కంగా చేపట్టడంతో యంపిడిఓ తేటజోష్ణ, పంచాయతీ కార్యదర్శి గోపాల్,డీప్యూటీ డిఈఓ శ్రీదేవి ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. అమ్మవారి ఊరేగింపులో పాల్గొని పల్లకీ సేవలో భాగంగా అమ్మవారి పల్లకి సేవ లో భక్తులతో కలిసి భజన పాటలు కీర్తనలు ఆలపిస్తూ తన్మయత్వం చెందారు.అనంతరం తీర్ధ ప్రసాదాలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో వీరితోపాటు వారి సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇల్లూరు ఉపేంద్ర, గౌరవాధ్యక్షుడు బివి, రత్నమయ్య, జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు నారాయణమూర్తి, ధర్మకర్త కె.సాయిప్రకాష్, నల్లయ్య, శివరంగయ్య, రామమోహన్, సుధాకర్, మాతృమండలి అధ్యక్షురాలు రాజేశ్వరి సంఘం , సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : అమడగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఫై రోజా బేగం శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రోగులకు అందుతున్న సేవలను, వాటి రికార్డు లను పరిశీలించారు. ఫార్మశీ ని, ల్యాబ్, కంప్యూటర్ గదులను పరిశీలించారు. యన్. సి. డి. యల్ సి. డి. సి. సర్వేల ప్రగతిని వైద్యాధికారిని అపర్ణ ను అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని,రోగులకు గర్భవతులకు, బాలింతలకు ఇతరులకు మెరుగైన సేవలను అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రి లోని రికార్డులు, ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది హాజరు పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. స్టాఫ్ నర్సు రేవతి, సూపర్ వైజర్ లు ఇర్ఫాన్ బాషా, నాగమ్మ, కార్తీక్, ల్యాబ్ టెక్నీషియన్ గాయత్రి, ఫార్మసీ ఆఫీసర్ రాము నాయక్, సిబ్బంది జోష్ణ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## కులం పేరుతో దూషిస్తే కఠిన చర్యలు

అగళి ,మేజర్ న్యూస్: దళితులను అవమానిస్తే కులం పేరుతో వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వీరేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని హు ల్లేకెర గ్రామంలో పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కంప్యూటర్ యుగంలోనూ మాల,మాదిగ, దళితులకు ఆలయాల్లో ప్రవేశాలు ఇవ్వకపోవడం, హెూ టళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, మంగలి షాపులో క్షవరం, కటింగ్ చేయకపోవడం దారుణం అన్నారు. మనుషులంతా ఒక్కటేనని, కులం పేరుతో దూషించడం చట్టపరంగా నేరమని తెలిపారు.ముఖ్యంగా మానవ హక్కుల పై గ్రామాల ప్రజలు తెలుసుకోవాలని దళితులను అవమానించిన వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎస్ఐ వీరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు,వీఆర్వో లావణ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఖాజీ కార్యాలయం ప్రారంభం



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : అనంతపురం నగరం అర్బన్ అండ్ పట్టణం ప్రభుత్వ ఖాజీ గా రహమత్ నగర్ కి చెందిన మౌలానా మహమ్మద్ జైద్ రసాధి నియమతుల య్యారు ప్రభుత్వ ఖాజీ అనంతపురం అర్బన్ అండ్ పట్టణం కార్యాలయాన్ని శుక్రవారం 31వ తేదీ ప్రారంభించారు లక్ష్మీ నగర్ లోని ప్రధాన రోడ్డు జండా కట్ట పక్కన ఈ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక కు చెందిన దారుల్ ఉలూమ్ ఉపాధ్యాయులు మౌలానా అనీష్ సాహెబ్ బాగేపల్లి దారుల్ ఉలూమ్ మదరస ప్రిన్సిపాల్ మౌలానా నజీర్ సాహెబ్ హాజరయ్యారు. వారు కార్యాలయాన్ని ప్రారంభించి దువా చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మహబూబ్ బాషా ఎమ్మార్వో మహబూబ్ బాషా హాఫీజ్ బషీర్ అహ్మద్ నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అల్లాబకాస్ తాజ్ సాహెబ్ మూలాన ముస్తాక్ గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గౌస్మొద్దీన్ మౌలానా సోహెల్ కాజా రసూల్ డాక్టర్ రఫీ అబ్దుల్ రసూల్ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు ముజాహిద్, రహమత్ నగర్ మసీదు ఎంఎం భాష ,అమీర్ భాష, ముధసిర్ మౌలానా మాలానా రియాజ్ మౌలానా ఇర్ఫాన్, అక్రమ ఖాన్, మౌలానా ఇర్ఫాన్, మౌలానా హర్షద్ ,మౌలానా అబ్దుల్లా, మౌలానా ఇర్షాద్ ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్యాలు చేరుకోండి



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. రోడ్డు సేఫ్టీపై అవగాహన చేశారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. అదేవిధంగా సైబర్ మోసాలు, గంజాయి- అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రశాంతంగా గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని హరి కిరణ్ డాబా వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. హరి కిరణ్బా బా వద్ద ఉన్న జాతీయ రహదారి దాటుతున్న సమయంలో గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 25 నుంచి 30 సంవత్సరాలలోపు ఉంటాదని తెలిపారు. అతను ఉత్తర ప్రదేశ్ కలకత్తా ప్రాంతాలకు చెందిన కార్మికుడిగా వారు అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం: విద్యార్థి సంఘాలు




**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం చేపట్టిన విద్యాసంస్థలు బంద్ విజయవంతమైందని శ్రీ సత్యసాయి జిల్లా విద్యార్థి సంఘ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తచెరువు లో మండల కేంద్రలో మోకాళ్ళ పై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం నగరంలో నారాయణ విద్యాసంస్థలలో ఫీజుల వేధింపుల కారణంగా ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి మరణిస్తే ఇలాంటి చర్యలు తీసుకోకుండా ఉన్న నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాల పైన కేసులు నమోదు చేసి సీజ్ చేయాలని కోరారు. గత వారం రోజుల నుంచి ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు కానీ పోలీసు యంత్రాంగం గాని యాజమాన్యం పైన కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. నారాయణ కళాశాల దగ్గర విద్యార్థి సంఘాలు ఆందోళన కార్యక్రమం చేపడితే విద్యార్థి నాయకులు అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించాలని మండిపడ్డారు. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించి విద్యాసంస్థల బంద్ కి పిలుపునివ్వడం జరిగిందని విద్యార్థి మరణానికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థి నాయకుల పైన కేసులు నమోదు చేస్తున్నారు కానీ విద్యార్థిని చంపిన నారాయణ కళాశాల యాజమాన్యాల పైన ఇంతవరకు పోలీసులు కన్నెత్తి చూడలేదని తెలిపారు. అనంతపురం జిల్లాలో పోలీసులు అంటే అపారమైనటువంటి ప్రేమ నమ్మకం విద్యార్థి సంఘం నాయకులకు ప్రజలకు ఉందన్నారు. ఒక విద్యార్థి కళాశాల భవనం పైకి ఎక్కి దూకి చనిపోతే అక్కడ ఉన్న కళాశాల యాజమాన్యులు పోలీసులు రాకనే రక్తపు మరుకులన్నీ జరిపి వేసినా కూడా వారి తండ్రి స్వయానా మా కుమారుడు ఫీజు రూపం లోనే మరణించాడని చనిపోయిన రోజు పత్రిక ముఖంగా తెలిపినప్పటికీ , విద్యార్థి సంఘాల నాయకులు రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు కి నారాయణ విద్యాసంస్థల పైన కేసు నమోదు చేయాలని కంప్లైంట్ అందజేసిన నేటికీ కళాశాల యాజమాన్యాలపై కేసులు నమోదు చేయకుండా జిల్లా పోలీసులు ఉంటున్నారు ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి నారాయణ కళాశాల అభిమానుల పైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఒక విద్యార్థి చనిపోతే కనీసం ఎందుకు చనిపోయాడు ఫీజుల విధింపుతో చనిపోయాడా అక్కడ ఏం జరిగిందని ఇంతవరకు కళాశాలకు వెళ్లి విచారించకుండా విద్యాసంస్థల యాజమాన్యులు జిల్ల విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పైన వారు మండిపడ్డారు. జిల్లావ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు బందును విజయవంతం చేసిన విద్యార్థి సంఘం నాయకులకు సహకరించిన విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున ఏఐఎస్ బిజిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోతులయ్య జగదీష్ ,వైయస్సార్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, అమర్నాథరెడ్డి. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ కుమార్ బుక్కపట్నం మండల కార్యదర్శి ఎస్ విష్ణువర్ధన్ AISF జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ రెడ్డి. AISF జిల్లా కార్యవర్గ సభ్యుడు హరిప్రసాద్. జిల్లా సహాయ కార్యదర్శి సాయి గౌతమ్. పుట్టపర్తి మండల కార్యదర్శి చరణ్. ఇతర నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

### - నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్న విద్యార్థి సంఘాల నాయకులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని నారాయణ విద్యాసంస్థలో జరిగిన విద్యార్థి మృతి ఘటనపై యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం చేపట్టిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం అయినట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు , ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు అనిల్ తెలిపారు. బంద్ కు విద్యాసంస్థల యాజమాన్యాలు సంపూర్ణంగా మద్దతు తెలిపారన్నారు. విద్యార్థి మరణించి వారం గడిచినా నేటి వరకు జిల్లా పోలీస్ యంత్రాంగం కళాశాల యాజమాన్యాల పైన కేసులు నమోదు చేయకుండా ఉండడం వెనుక అంతర్యం ఏమేమిటని ప్రశ్నించారు. జిల్లాలో ఉన్న ఆర్ఐఓ గారు ఇంతవరకు విద్యార్థి ఎందుకు చనిపోయాడో , ఏమి జరిగిందో అని కనీసం నారాయణ కళాశాల వైపు కన్నెత్తి చూడకుండా విచారణ జరపకుండా తమ కార్యాలయానికి ముడుపులు అందితే చాలు, విద్యార్థుల ప్రాణాలు ఎటు పోయినా మాకు పరవాలేదు అనే రీతిలో జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఆర్ఐఓ వెంకట రమణను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తన క్యాబినెట్ మినిస్టర్ అనే అంశాన్ని పక్కన పెట్టి విద్యార్థి మృతికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించకపోతే ఈ సంఘటన పైన త్వరలో చలో విజయవాడ కార్యక్రమానికి కూడా పిలుపునిస్తామని హెచ్చరించారు. బంద్ చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి , సొంత పూచీకత్తు పై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, తరుణ్, వంశీ ,మున్నా, సచిన్ , కార్తీక్, పవన్, పుష్ప , ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ ,వలి , దేవరాజ్ , అనిల్, లక్ష్మన్న , గణేష్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు జోసెఫ్ ,మంజు , వినయ్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్తునికి ఉచితంగా మందులు పంపిణీ



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన స్థానిక ఎస్సీ కాలనీలో నివాసమున్న నరసింహమూర్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ దృష్టికి టిడిపి కన్వీనర్ జయప్ప తీసుకువెళ్లారు. అందుకు ఆలయ కమిటీచైర్మన్ కరణం రమానందన్ 42 వేల రూపాయల విలువైన అవసరమైన మందులు ఉచితంగా సమకూర్చారు నరసింహమూర్తికి అందజేశారు. అతనికి గతంలో గుండె శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు. దాంతో అతను దగ్గరు ఉన్న కాస్త డబ్బులను ఖర్చు చేసుకోవడం జరిగింది. అయితే ప్రస్తుతం బోన్ క్యాన్సర్ రావడంతో చికిత్సలకు కూడా డబ్బులు లేకపోవడంతో పలువురు దాతలను ఆశ్రయించారు. ఆ క్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయప్పను ఆశ్రయించి సాయపడాలని కోరారు. దీంతో టిడిపి మండల కన్వీనర్ జయప్ప విషయాన్ని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ దృష్టికి తీసుకు వెళ్లారు. అందుకు స్పందించిన రమానందన్ తన సొంత నిధులను వెచ్చించి క్యాన్సర్ మందులను శుక్రవారం క్యాన్సర్ వ్యాధి గ్రస్తుడు నరసింహమూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, టిడిపి నాయకులు దుర్గా నాని తదితరులు పాల్గొన్నారు.




## విలేకరులను దూషించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై చర్యలు తీసుకోవాలి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విలేకరులను బెదిరించడం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ కు తగదని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. శుక్రవారం నగరంలోని జిల్లా పరిషత్ ముందున్న స్వర్గీయ ఎన్ టి రామారావు విగ్రహానికి విలేకరులను చంపుతామన్న ధోరణిలో బెదిరించిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై చర్యలు తీసుకోవాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ..పార్టీలు మారడం విలేకరులను బెదిరించి దర్బార్ పాలన సాగించాలనే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మానుకోవాలన్నారు. అధికారులు ప్రజల సమక్షంలోనే విలేకరులను రైలు పట్టాలపై పడుకోబెడతా నేను ఎవరికీ భయపడను నన్ను ఎవరు ఏమి చేసుకోలేరని అహంకారపూరితంగా మాట్లాడిన ఎమ్మెల్యే పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విలేకరులకు బేషారతుగా క్షమాపణ చెప్పాలని లేదంటే అన్ని విధాలుగా నష్టపోతారన్నారు. కార్యక్రమంలో ఫైట్ ఫర్ రైట్స్ కేపీ రాజు, మానవ హక్కుల వేదిక నారాయణస్వామి, తెలుగు వెలుగు టీవీ రెడ్డి, పిఎచ్ పిఎస్ మన్నెపాకుల మాధవ్,జేఏసీ నాయకులు రామకృష్ణ,వెంకటేశు, సుధాకర్, నారాయణస్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వమునకు అభినందనలు..

### - తాడిమర్రి ఆర్యవైశ్యులు



తాడిమర్రి ,మేజర్ న్యూస్ : తాడిమరి మండల కేంద్రంలో స్థానిక అమ్మవారి శాల నందు శుక్రవారం ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు నిచ్చెనమెట్ల గంగాధర్ టిఎన్ టియు సి జిల్లా ఉపాధ్యక్షుడు ముంటిమడుగు హర్ష, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీర బొమ్మ వేణుగోపాల్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు ఈ సందర్భంగా మొదటగా వారు శ్రీ వాసవి మాత ఆత్మ దినాన్ని అనగా మాఘ శుద్ధ విదియ తిథి నాడు నాడు వాసవి మాత ఆత్మార్పణ దినం ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా ప్రకటించడంపై వారు కూటమి ప్రభుత్వమునకు అభినందనలు తెలియజేశారు. ఆర్యవైశ్యుల పట్ల ప్రత్యేక అభిమానాన్ని చూపి ఆర్యవైశ్యుల కుల దేవత అయిన శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినం ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా ప్రకటించడం చాలా ఆనందంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు మండల ఆర్య వైశ్య ఉపాధ్యక్షుడు బండారు బోజ్జయ్య , శివరామయ్య, లక్ష్మి నారాయణ శెట్టి ,గాడంసెట్టి రమేష్ , కృష్ణమూర్తి, వీరబొమ్మ నగేష్ , మహేష్ శంకర్ నారాయణ , తాబ్జుల్ సత్య నారాయణ , ముంటి మడుగు ప్రసాద్ , బండారు రమేష్ ,రామ కిష్టయ్య , పుల్లయ్య పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి ఆత్మార్పణ దినం..



తాడిమర్రి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక అమ్మవారి శాలనందు వాసవి మాత ఆత్మార్పణ దినం ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత అమ్మవారి మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించి పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి పూజలు చేశారు అనంతరం ఉత్సవమూర్తికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిపై అమ్మవారిని వుంచి ఆర్యవైశ్యులు భుజాల మీద మోసుకొంటు మేళ తాళాల మధ్య గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి స్థానిక వీరభద్ర స్వామి దేవాలయం వద్ద



గంగ పూజ చేసి ప్రత్యేకంగా అలంకరించిన కలశాలలో గంగను తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించారు .అనంతరం ఆత్మార్పణ దినం యొక్క విశిష్టతను పురాణ ప్రవచకులు వీరబొమ్మ కోనయ్య చదివి వినిపించారు. అనంతరం పురోహితులు అమ్మవారికి ప్రత్యేక పూజ మంత్రపుష్పం మహా మంగళహారతి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాలు చేశారు అనంతరం నారాయణ సేవ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి తమ భక్తిని చాటుకున్నారు.

# ర్యాపిడోను తరిమేయండి..

### - సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగేంద్ర

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆటో కార్మికుల ఉపాధి పోగొడుతున్న రాపిడోని తరిమేయండి అని సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర కుమార్ పిలుపునివ్వడం జరిగింది. ఈరోజు రుద్రంపేట బైపాస్ రోడ్ నుండి ఆటో కార్మికులు పాదయాత్ర చేపట్టడం జరిగినది దీని ముఖ్య ఉద్దేశం రాపిడో సమస్యను తీసుకొచ్చి ఆటో డ్రైవర్ ఉపాధి నిర్వియోగం చేయడానికి ప్రభుత్వ విధానాలే కారణం. అనంతపురం నగరంలో సుమారుగా 20వేల మంది ఆటో కార్మికులు ఈ రంగంపై ఆధారపడి ఉన్నారు అయితే ఈ రంగాన్ని కొత్త కొత్త నిబంధనలు పేరుతో ఆటో కార్మికుల శ్రమను దోచుకోవడానికి రాపిడో భూతాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది .దీనివలన ఆటో కార్మికుల ఉపాధి పోయే పరిస్థితి వస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని అదే విధంగా గత ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో 10,000 ఇస్తుంది మా ప్రభుత్వం వస్తే 15000 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు మాట మారుస్తూ ఆటో రంగ నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుంది . అందుకోసమే రేపు నెల మూడవ తేదీ కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నాలి కార్యక్రమం చేపడుతున్నామని నాగేంద్ర కుమార్ పిలుపునిస్తూ ఈ కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో ఉన్న




ఆటో కార్మికులు ప్రతి ఒక్కరు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సిఐటి యు నగర ఉపాధ్యక్షులు రాంరెడ్డి ,సిఐటి యు నగర కార్యదర్శి ముర్తుజా, సిఐటి యు ట్రెజరర్ సురేంద్ర ,గోపాల్ఆవాజ్ నగర్ కార్యదర్శి, వలి ,మసూద్ ,ప్రకాష్ ,వెంకటేష్ ,బుల్లి రాజు, జీవా ,ఆటో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆజాం భాష, ఆది , రామలింగారెడ్డి, ఉల్లిగప్ప, గఫూర్, సీనా, నారాయణస్వామి,ఇర్ఫాన్, రామంజి, పోతులయ్య, జెఎన్టియు శీన, లతీఫ్ , గౌస్ మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి తిరుమలేశు, అంబులెన్స్ యూనియన్ కార్యదర్శి జిలాన్ భాష ఆటో డ్రైవర్లు, తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

# మెదడులో నిమ్మకాయ పరిమాణంలో కణితి..

### - 58 ఏళ్ల మహిళకు తీవ్రమైన సమస్యలు - 5 గంటల శస్త్రచికిత్స చేసి తీసిన కిమ్స్ సవీరా వైద్యులు

### - అనంతపురం జిల్లాలోనే తొలిసారి ఇంత పెద్ద కణితి తొలగింపు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** మెదడులో ఏకంగా నిమ్మకాయ పరిమాణంలో.. అంటే దాదాపు 5 సెంటీమీటర్లకు పైగా ఉన్న కణితితో ఇబ్బంది పడుతున్న ఓ మహిళకు అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రి వైద్యులు శస్త్రచికిత్స చేసి ఊరట కల్పించారు. ఆ కణితి కారణంగా ఏడాది కాలం నుంచి ఆ 58 ఏళ్ల మహిళ తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, అడుగులు సరిగా పడకపోవడం లాంటి పలు రకాల సమస్యలతో బాధపడుతున్నారు. ఆమెకు శస్త్రచికిత్స చేసి, కణితి తొలగించిన కిమ్స్ సవీరా ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ న్యూరోసర్జన్లు డాక్టర్ అనిల్, డాక్టర్ మురళి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. 'వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులకు చెందిన 58 ఏళ్ల ఆదినారాయణమ్మ మెదడు ముందుభాగంలో అత్యంత సంక్లిష్టమైన ప్రదేశంలో 5 సెంటీమీటర్ల కణతి ఉంది. దానివల్ల ఆమె సుమారు ఏడాది నుంచి తీవ్రంగా బాధపడుతున్నారు. తలనొప్పి ఎక్కువగా రావడంతో పాటు తల తిరగడం, అడుగులు సరిగా పడకపోవడం లాంటి ఇబ్బందులు ఉన్నాయి. ఈ సమస్యలతో ఆమె అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చారు. ఆమెకు ఎంఆర్ఐ చేసి చూడగా.. టెంటోరియల్ మెనింజినోమా అనే కణితి ఉన్నట్లు తెలిసింది. ఇది కూడా మెదడులో చాలా లోపలభాగంలో, అత్యంత సంక్లిష్టమైన ప్రాంతంలో ఉంది. టెంటోరియల్ మెనింజినోమాను శస్త్రచికిత్స చేసి తీయడం చాలా కష్టం. ఎందుకంటే అవి చాలా లోతుగాను, మెదడులోని రక్తనాళాలన్నీ ఉండే అత్యంత సంక్లిష్టమైన ప్రదేశంలోను ఉంటాయి. వీటిని తొలగించాలంటే అత్యంత నైపుణ్యంతో పాటు.. అత్యాధునిక పరికరాలు కూడా అవసరం. ప్రత్యేకమైన న్యూరో ఐసీయూ, అత్యాధునిక న్యూరోసర్జరీ పరికరాలు కిమ్స్ సవీరా ఆస్పత్రిలో ఉండడంతో మేం ఆమెకు ఒక అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేశాం. దాదాపు 5 గంటల పాటు కొనసాగిన




ఈ శస్త్రచికిత్స తర్వాత కణితిని విజయవంతంగా తొలగించాం. అది విజయవంతం కావడంతో ఆమెకు ఇప్పుడు తలనొప్పి పూర్తిగా తగ్గిపోయింది, మామూలుగా నడవగలుగుతున్నారు, మాట్లాడుతున్నారు. అన్నిరకాల సమస్యలూ తొలగిపోయి, ఆమె ఇప్పుడు సాధారణ జీవితం గడుపుతున్నారు. ఈ సమస్య కారణంగానే ఆమె ఏడాది నుంచి ఇంటి పనులు కూడా చేసుకోలేకపోతున్నారు. ఇప్పుడు తన పనులన్నీ ఆమె స్వయంగా చేసుకోగలుగుతున్నారు. ఇంత పెద్ద కణితి, అది కూడా ఇంత సంక్లిష్ట ప్రదేశంలో ఉండగా దాన్ని తీయడం అనంతపురం జిల్లాలో ఇదే మొదటిసారి. కిమ్స్ సవీరా ఆస్పత్రిలో అత్యాధునిక సదుపాయాలతో పాటు న్యూరో ఇంటెన్సివిస్టు, శిక్షణ పొందిన సిబ్బంది ఉండడంతో ఇలాంటి సంక్లిష్టమైన కేసులకు రోజుకు 24 గంటల్లో ఎప్పుడైనా చికిత్సలు చేయడానికి వీలుంటుంది. మెదడు, వెన్నెముకకు సంబంధించిన సమస్యలన్నింటికీ మేం అత్యున్నత స్థాయి చికిత్సలు అందిస్తాం. కిమ్స్ సవీరా ఆస్పత్రిలో 24ి7 అత్యవసర సేవలు అనుభవజ్ఞులైన నిపుణులచే అందుబాటులో ఉన్నాయి." అని డాక్టర్ మురళి, డాక్టర్ అనిల్ తెలిపారు.

# పదవి విరమణ ఆత్మీయ సమావేశం

తాడిమర్రి ,మేజర్ న్యూస్ తాడిమరి మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ నందు శుక్రవారం నాడు పదవీ విరమణ చేస్తున్న రాజ్యలక్ష్మి ఆత్మీయ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు పి అరుణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా మొదటగా జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు పనిచేయుచున్న జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు ఆర్ఎస్ లక్ష్మీదేవి శుక్రవారం పదవి విరమణ చేశారు. దాదాపు 35 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తితో అంకితభావంతో పనిచేసే విశేష సేవలందించారని 2022లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనారు అని సేవలను కొనియాడుతూ పలువురు అభినందనలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఆమెకు శాలువ వేసి పూలహారం వేసి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది



నాగరాజు వేణుగోపాల్ జగన్మోహన్ చంద్రశేఖర్ రాజు శ్రీరామ్ నాయక్ మాధవి గీత నారాయణస్వామి శ్రీనివాసులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### – వాహనాల తనిఖీలు చేపట్టిన రూరల్ పోలీసులు

తాడిపత్రి మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా ఆయన తన సిబ్బందితో కలిసి తాడిపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం వాహనాలు తనిఖీలు చేపట్టారు. సిబ్బందితో హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను, ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. అలాగే ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు ముత్యాలంపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే పరిటాల సునీత...



రామగిరి మేజర్ న్యూస్: నేడు మండలంలోని నసనకోట పంచాయతీ ముత్యాలంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పంపిణీ చేయనున్నట్లు మండల కన్వీనర్ సుధాకర్, టీడీపీ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ ,తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం నాయకులు అందరూ ఉదయం ఆరు గంటలకే ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు తెలిపారు.

# ఉరుసు ఉత్సవానికి హాజరుకండి..

### – అనంత ప్రజలకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు – మాసూమా బీబీ ఉరుసు ఉత్సవానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరణ
### – ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు.. ప్రజల్లో క్రమశిక్షణ పెంచుతాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం నగరంలో ఫిబ్రవరి 3, 4 తేదీల్లో జరగనున్న ఉరుసు మహోత్సవానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, జామియా మస్జిద్ ప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులతో కలిసి సయ్యదా మాసూమా బీబీ సాహెబా మరియు సయ్యదా సారాన్ బీబీ సాహెబా ఉరుసు ఉత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఫిబ్రవరి మూడవ తేదీ గంధం మహోత్సవం ఉంటుందని.. నాలుగవ తేదీ రాత్రి 9:30 గంటలకు ఉరుసు మహోత్సవం ఉంటుందని జామియా మస్జిద్ ప్రతినిధులు తెలిపారు. నగరంలోని పాతవూరు మహల్దార్ వీధిలో ఈ గంధము, ఉరుసు ఉత్సవాలు భారీ స్థాయిలో జరుగుతాయని వారు వెల్లడించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా ఈ ఉరుసు ఉత్సవానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ



నగరంలో జరిగే ఈ ఉరుసు మహోత్సవంలో పాల్గొనాలని కోరారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దైవచింతన పెంచడంతోపాటు క్రమశిక్షణ నేర్పుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు జె.ఎం.భాష, టీడీపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న, దర్గా కమిటీ సభ్యులు ఇక్బాల్, ఇన్నూస్, శౌకత్, ఖాజా, కరిముల్లా, మాబు, ఖాలేశా, జిలాన్, మదార్, రియాజ్, షాహిద్ పాల్గొన్నారు.